# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 06, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు






## 70వేల ఉద్యోగాలు..
# భర్తీ చేస్తాం



- ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించని మోడీ
- బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కై రాజకీయాలు
- కరీంనగర్‌కు ఔటర్ రింగ్ రోడ్డు
- వరంగల్, కరీంనగర్ అభివృద్ధికి కృషి చేస్తా
- కాళేశ్వరం కేసీఆర్‌కు ఏటీఎంగా మారింది
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:
పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ హోదాను కల్పించలేదని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్రజాపాలన ప్రగతి బాట బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు..తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్రం ఏర్పాటు చేస్తామని సోనియాగాంధీ మాట ఇచ్చి మాట తప్పకుండా తెలంగాణను ఇచ్చారన్నారు. పదేళ్ల అధికారాన్ని బిఆర్ఎస్ పార్టీకి కట్టబెట్టిన వేల కోట్లు సంపాదించుకున్నారే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. పదేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు




2 లో..

# రైతు బంధు పేరుతో మరోసారి మోసం చేస్తున్న ముఖ్యమంత్రి



2 లో..

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త : మున్సిపల్ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుబంధు వేస్తానని చెబుతున్నారు, కానీ ఇప్పటికీ ఎన్ని పంట కాలాలు గడిచాయి? ఎన్నిసార్లు రైతుబంధు వేసిండో చెప్పాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎంఎల్ఏ కల్వకుంట్ల తారకరామారావు డిమాండ్ చేశారు. సిరిసిల్లలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేటీఆర్, ఈ సందర్భంగా స్థానిక వార్డు ప్రజలను, పట్టణ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలు రైతుబంధు రైతన్నల ఖాతాలో వేయడానికి ముఖ్యమంత్రికి ఏ విధంగా అడ్డు వస్తున్నాయనికేవలం ఎన్నికలు అయిపోయేంత వరకు ఆశ చూపించి, మరొకసారి మోసం చేయడానికే రేవంత్‌రెడ్డి ఈ మాట చెబుతున్నారని విమర్శించారు.

- చిన్న జిల్లాల తీసివేసే కుట్ర పన్నిన కాంగ్రెస్ కు మున్సిపల్ ఎన్నికల్లో బుద్ది చెప్పాలి
- పది సంవత్సరాల బిఆర్ఎస్ అభివృద్ధికి... రెండేళ్ల సంక్షేమ పథకాలు ఎత్తివేసిన కాంగ్రెస్‌కు పోటీ
- సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కెటిఆర్



2 లో..

# మున్సిపాలిటీల్లో.. బిజెపికి గెలిపిస్తే.. జిల్లాకు 5000 కోట్లు తెస్తా

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావించిన తర్వాత 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని రెండు చేతుల దోచుకుంటే.. కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలుగా చేతికి

- కేంద్ర మంత్రి బండి సంజయ్
- హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో.. వాడివేడి మాటల తూటాలు..




## ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

గెలిపించిన మరుక్షణమే వాగ్దానాలన్నిటిని అమలు చేస్తాను
నిరుపేద కుటుంబంలో అమ్మాయి పెళ్లి కోసం 51,000 ఆర్థిక సహాయం అందిస్తా
52 డివిజన్లో ఎన్ని గణేష్ మండపాలు ఉన్న అన్ని మండపాలకు 3 ఫీట్ల నుండి 15 ఫీట్ల వరకు గణేష్ విగ్రహా లు పంపిణీ

52వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి
గడ్డం రవీందర్(పతంగి రవి)





16వ పేజీలో...

# 70వేల ఉద్యోగాలు భర్తీ చేసాం

## మొదటి పేజీ తరువాయి..

చేసుకుంటే ఇప్పుడు వాళ్ల విషం చుమ్ముతున్నారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చామన్నారు. రైతులకు ఉచిత కరెంటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల వరకు పేదలకు ఉచిత వైద్యాన్ని అందిస్తున్న ఘనత కాంగ్రెస్ కు దక్కుతుందన్నారు. సన్న బియ్యం, ఆర్టీసీలో మహిళలకు ఉచిత సౌకర్యాన్ని కల్పించామన్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన పెద్దమనిషి పాలమూరుకు వచ్చారని బండి సంజయ్, కిషన్ రెడ్డి, డీకే అరుణ సమావేశానికి హాజరయ్యారని పాలమూరు రంగారెడ్డి లకు జాతీయ హోదా ఎందుకు కల్పించలేదని వాళ్ళు ఎందుకు అడగలేదని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా బిజెపిని గెలవనీయరని డంకపతంగా చెప్పారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. మెట్రో రైలు రెండోదశ గురించి కాళేశ్వరం విచారణపై మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మూసి ప్రక్షాళన నిధులు ఉసెత్తలేదని ఏ మొహం పెట్టుకొని బిజెపి జాతీయ నాయకులు రాష్ట్రానికి వస్తున్నారన్నారు. పార్లమెంటు ఎన్నికలలో బిఆర్ఎస్ అవయవదానం చేసి బిజెపిని ఎనిమిది స్థానాల్లో గెలిపించిందన్నారు. అసెంబ్లీ సాక్షిగా తీర్మానం చేసి కాళేశ్వరంపై సిబిఐ విచారణ చేయాలని కేంద్రానికి పంపిస్తే ఆరు నెలలైనా ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఏటీఎం గా మారిందని, ప్రధాని ఎందుకు సిబీఐ విచారణ చేపట్టలేదని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేస్ కేసులో ఐఏఎస్ పై విచారణకు కోరుతూ లేఖ రాస్తే ఇప్పటివరకు కూడా కేంద్రం స్పందించకపోవడం వెనక ఆంతర్యమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకు బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కై రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. రెండేళ్లలో ఏం చేశారని బిజెపి తమల్ని ప్రశ్నిస్తుందన్నారు. 10 ఏళ్లలో బిఆర్ఎస్ ఏం చేసిందో 12 సంవత్సరాలలో మోడీ ప్రభుత్వం ఏం చేసిందో చర్చించుకుందాం రండి అని సవాల్ విసిరారు. రెండేళ్లలో రాష్ట్రంలో తాను చేసిన అభివృద్ధి చెబితే గుండెలు పగులుతాయని అన్నారు. నిరుద్యోగులకు 70 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. 100 నియోజకవర్గాలలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూలను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ డైట్ చార్జీలు పెంచామన్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధరలో డిగ్రీ కాలేజీ మంజూరు చేశామని తెలిపారు. రైతులు 25 లక్షల 35వేల మందికి రెండు లక్షల రుణమాఫీ చేశామన్నారు. తొమ్మిది రోజుల్లో 9,000 కోట్లు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ కు దక్కుతుందని పేర్కొన్నారు. కేవలం రైతుల కోసం రెండేళ్లలో లక్ష కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. సన్నవాడ్లు క్వింటాలుకు 500 బోనస్ అందించామన్నారు. నాడు వరివేస్తే ఉరి అంటే నేడు రైతులు పండించిన ప్రతి గింజను కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేసి అన్నదాతకు అండగా నిలిచిందన్నారు. ఆడబిడ్డలు కట్టుకునే చీరల్లో కూడా గత ప్రభుత్వం కమిషన్లు తీసుకున్నారని ఆరోపించారు. రాత్ర ప్రభుత్వం ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అందించి రెండు ఏళ్లలో 9000 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. రెండేళ్లలో 27 కోట్లు మహిళలకు రుణాలు అందించి వ్యాపార రంగంలో వారిని ప్రోత్సహించామని తెలిపారు. ఆడబిడ్డలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశామని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని దోచుకుని అప్పుల పాలు చేసి ఫామ్ హౌస్ లో కెసిఆర్ పడుకున్నారని విమర్శించారు. ఆయన సడ్డకుని కొడుకు ఇసుకనే కాదు మిడ్ మానేరు ఇండ్లను కూడా వదలలేదని ఆరోపించారు. 2027 లో గోదావరి పుష్కరాలు వస్తున్నాయని బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న ఆలయాలు అన్నింటిని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అవసరం ఉన్న చోట అభివృద్ధి చేసి పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ దర్శనానికి కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు రాలేదని పేదల దేవుళ్ళను మెక్కేందుకు వారికి నా మూషిగా ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతానని అన్నారు. కరీంనగర్ కు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. బండి సంజయ్ రంకలేయడం కాదని కాళేశ్వరంపై సిబిఐ విచారణ చేసి కేసీఆర్ ను బొక్కల వేయాలన్నారు. ఢిల్లీ నుంచి కరీంనగర్ మున్సిపల్ అభివృద్ధికి ఏం నిధులు తెచ్చారు బండి సంజయ్ తెలుపాలన్నారు. ఎవరు ఏమి ఇచ్చిన ఇవ్వక పోయినా తెలంగాణ అభివృద్ధి ఆగదన్నారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి, అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ చేనేత జౌళి శాఖ కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, సాంఘిక సంక్షేమ గిరిజన శాఖ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, విజయ రమణారావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ రాజేందర్ రావు, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజాపతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు బంధు పేరుతో మరోసారి మోసం చేస్తున్న ముఖ్యమంత్రి

## మొదటి పేజీ తరువాయి..

అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలను కూడా పక్కన పెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చి అందరినీ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదని ధ్వజ మెత్తరు. కానీ మరోసారి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి కాంగ్రెస్‌కు ఓటు వేస్తే, మరొక్కసారి కాంగ్రెస్ ప్రజలను మోసం చేయడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రికి చేతిలో అధికారం, అవకాశం ఉన్నప్పుడు గత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని తిట్టవలసిన అవసరం ఏమున్నది? అని ప్రశ్నించారు. సి ఎం రేవంత్ రెడ్డి కి చేతనైతే ప్రజలకు మంచి చేయాలి, ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కానీ కేసీఆర్ ని తిట్టవలసిన అవసరం ఏముందని కేటీఆర్ ప్రశ్నించారు. కేవలం ప్రతి అంశంలో అడ్డగోలుగా మాట్లాడటం, అబద్ధాలు ఆడటం తప్పించి, ఈ రెండు ఏళ్ళలో ఒక్కటంటే ఒక్క మంచి పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదన్నారు. కేసీఆర్ ఏర్పాటు చేసిన చిన్న జిల్లాలను తీసివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని కేటీఆర్ ఆరోపించారు. ఈ ఎన్నికల్లో జిల్లా కేంద్రాలను రద్దు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ మాటలు చూసి ఓటు వేయాలన్నారు. జిల్లాలు ఎత్తివేస్తామని చెప్పిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అది మంచా, చెడ్డా అన్న విషయాన్ని గుర్తించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మున్సిపల్ ఎన్నికల పోటీ, గత 10 సంవత్సరాల పాటు ప్రజలకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఇచ్చిన పార్టీకి మరియు రెండు ఏళ్ళలో ఉన్న సంక్షేమ పథకాలను ఎత్తివేసిన కాంగ్రెస్ పార్టీకి మధ్య అని కేటీఆర్ తెలిపారు. మరోసారి కేసీఆర్ ని ముఖ్యమంత్రిని చేస్తేనే తగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తిరిగి ప్రారంభమవుతాయని,

ఆ దిశగా ఈ మున్సిపల్ ఎన్నికలతోనే కేసీఆర్ ని ముఖ్యమంత్రిని చేసుకునే కార్యక్రమం ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీని గనుక ఈ మున్సిపల్ ఎన్నికల్లో నిలదీయకుంటే, ఇచ్చిన హామీల మోసం పైన ప్రశ్నించకుంటే, మరో మూడు సంవత్సరాల దాకా శాసనసభ ఎన్నికల వరకు ప్రజలకి ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే అధికారం, అవకాశం రాదన్నారు. ఇప్పుడు గనుక రాష్ట్ర ప్రభుత్వానికి ఒక హెచ్చరిక జారీ చేసేలా ఈ ఎన్నికల్లో ఓటు వేయకుండా, సురుకు పెట్టకుంటే కాంగ్రెస్ పార్టీ తన మోసాలను కొనసాగిస్తుందని కేటీఆర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు పాల్గొన్నారు

# నిర్దేశిత లక్ష్యాలను అధిగమించాలి

## డిప్యుటీ డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ దేవేందర్

**కాటారం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

ప్రాదమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కాటారం మరియు అంబటిపల్లి పీహెచ్ సీ ఎం ఎల్ హెచ్ పీ డాక్టర్లకు, ఏ ఎన్ ఎంలకు ఎన్ సీ డీ నర్సింగ్ ఆఫీసర్స్ కు సూపెర్వైసోర్ ఆఫీసర్లు, ఎన్ సీడీ ప్రోగ్రాం పై రివ్యూ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ రివ్యూ లో భాగంగా ఎన్సిడి జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ దేవేందర్ మాట్లాడుతూ.. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల 30 సంవత్సరాల పైబడిన వారి అందరికీ క్షేత్రస్థాయిలో బిపి షుగర్ పరీక్షలు చేసి సకాలంలో ఆన్లైన్ చేయాలని అలాగే డాక్టర్లు సకాలంలో పుట్ ఆన్ ట్రీట్మెంట్ పెట్టాలని సూచించారు. ఎవరైతే నిర్దేశిత లక్ష్యాలను అధిగమించలేని వారు రాబోయే రెండు మాసాలలో వారు లక్ష్యాలను అధిగమించాలని లేనిచో కమిషనర్ శాఖ పరమైన చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. సమావేశంలో కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ మోనిక అంబటిపల్లి ప్రాథమిక వైద్య కేంద్ర అధికారి డాక్టర్ కళ్యాణి డిస్టిక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ లింగారెడ్డి మురళీధర్, ఎన్సిడి కన్సల్టెంట్ విజయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ రివ్యూ లో భాగంగా ఎన్సిడి జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ దేవేందర్ మాట్లాడుతూ.. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల 30 సంవత్సరాల పైబడిన వారి అందరికీ క్షేత్రస్థాయిలో బిపి షుగర్ పరీక్షలు చేసి సకాలంలో ఆన్లైన్ చేయాలని అలాగే డాక్టర్లు సకాలంలో పుట్ ఆన్ ట్రీట్మెంట్ పెట్టాలని సూచించారు. ఎవరైతే నిర్దేశిత లక్ష్యాలను అధిగమించలేని వారు రాబోయే రెండు మాసాలలో వారు లక్ష్యాలను అధిగమించాలని లేనిచో కమిషనర్ శాఖ పరమైన చర్యలు తీసుకుంటారని తెలియజేశారు.



# మున్సిపాలిటీల్లో.. బిజెపికి గెలిపిస్తే.. జిల్లాకు 500కోట్లు తెస్తా..

## మొదటి పేజీ తరువాయి..

అందినంతగా దోచుకుని రాష్ట్రంలో అభివృద్ధిని తుంగలో తొక్కిందని, మాట మాటకి రాష్ట్ర ముఖ్యమంత్రి నిధులు లేవంటూ బహిరంగ సభల్లో చెప్పడం సిగ్గుచేటని, బిఆర్ఎస్ దోచుకుని, దాచుకున్నదని ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటుందని ఆ రెండు పార్టీలు దోచుకున్న సొమ్ము ప్రజలు మహాలక్ష్మి అమ్మవారి కమలం పువ్వుకు ఓటు వేస్తే.. వారు దోచుకున్న సొత్తు మీ బీరువాల్లోకి, మీ గల్లాపెట్టేలోకి మీ గుమ్మందాటి వస్తుందని కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ గురువారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో ఆయన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలపై తీవ్రంగా మాటల తూటాలు పేల్చారు.

హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలను చూస్తుంటే.. గ్రామాలలో ఉన్న గ్రామపంచాయితీలకు, మున్సిపాలిటీలకు ఏమాత్రం తేడా కనిపించడంలేదని, ఇన్ని సంవత్సరాల కాలంలో ఎక్కడ చూసిన రోడ్లు, డ్రైనేజీలు, వీదిలైట్లు, పార్కులు, మంచినీటి సరఫరా వ్యవస్థ దుర్బారంగా ఉన్నాయని, ఒక్కసారి భారతీయ జనతా పార్టీకి హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో అధికారం కట్టబెడితే భారత ప్రధాని నరేంద్రమోది అశీస్సులతో ఈ మున్సిపాలిటీలను మోడల్ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతానని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ రెండు మున్సిపాలిటీలకు అభయం ఇచ్చారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రెండు మున్సిపాలిటీలకు గాడిద గుడ్డే ఇచ్చాయని ఆయన ఎద్దేవ చేసారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని మున్సిపాలిటీలకు అధికారం అప్పగిస్తే.. వరదల నిధులు తీసుకువస్తానని ఆయన అన్నారు. సిఎస్సార్, ఎంపి ల్యాండ్ నిదులతో సౌకర్యాలు కల్పిస్తా.. హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల రూపురేఖలు మారుస్తా.. మిని వాటర్ ట్యాంక్ పనులు పూర్తి చేయిస్తా.. నాయినిచెరువును ట్యాంక్‌బండ్‌కే ఆదర్శంగా తీర్చిదిద్దుతా, జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్‌బోర్డు, అంబేద్కర్ కాలనీ ముంపు కాలనీలకు శాశ్వత వరద కాల్వలు నిర్మిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ రోజు తన ఒత్తిడి వల్లనే కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోది ఆశీస్సులతో తెలంగాణలోని గ్రామపంచాయితీలకు 259 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసిందని సంజయ్‌కుమార్ హర్షం వ్యక్తం చేసారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తాను నెలరోజులుగా చొరవ తీసుకున్నందుకే ఈ నిధులు విడుదలయ్యాయని పేర్కొన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మాదిరిగా దొంగ హామీలు ఇవ్వలేనని, ఒకసారి మాట ఇచ్చామంటేనే ఆ పనులు చేసిన తర్వాతనే ప్రజలకు మొఖం చూపిస్తామని బండి సంజయ్‌కుమార్ అన్నారు. హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ పీటలు బిజెపి పార్టీకి అప్పగిస్తే.. డిల్లీ నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి రెండు మున్సిపాలిటీల రూపరేఖలు మారుస్తానని మంత్రి బండి సంజయ్‌కుమార్ హామీ ఇచ్చారు. హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలీటీలకు మిని స్టేడియం నిర్మాణం, సింథటిక్ ట్రాక్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేసి తీసుకురావడం జరిగిందన్నారు. రెండు మున్సిపాలిటీలలో ప్రభుత్వ ఆసుపత్రులకు అన్ని విధాల ఆధునాతన వైద్య పరికరాలు సమకూర్చడం జరిగిందన్నారు. చిత్తశుద్ధిలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత వరకు సరిపడ అన్ని విభాగాల వైద్యులను నియమించలేదని బండి సంజయ్ ఎద్దేవ చేసారు. భారతీయ జనతా పార్టీకి మోసాలు చేయడం రాదు.. దొంగ హామీలు చేతకాదు. కాంగ్రెస్, బిఆర్ఎస్ మోసపు మాటలు నమ్మి మరోసారి ఈ ప్రాంత ప్రజలు మోసపోవద్దు.. మహిళలకు నెలకు 2500 రూపాయలు, తులం బంగారం, యువతలుకు స్కూటీ, నిరుద్యోగులకు నిరుద్యోగభృతి ఇంత వరకు ఇచ్చిన పాపాన కాంగ్రెస్ పాలేదని, అలాంటి మోసపూరిత పార్టీలకు మరోసారి ఓటు వేయకుండా బుద్ధి చెప్పాలని బండి సంజయ్‌కుమార్ హుజురాబాద్, జమ్మికుంట సభల్లో పిలుపునిచ్చారు. కరీంనగర్ రైల్వే స్టేషన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దానని, ఇక తన పార్లమెంట్ పరిధిలో జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను ఆధునిక రైల్వే స్టేషన్‌గా తీర్చిదిద్దుతానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సభలలో జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు, తుర్పాటి రాజు, గంగిశెట్టి రాజు, జిల్లా నాయకులు ఆకుల రాజేందర్, పుప్పాల రఘు, టంగుటూరి రాజ్‌కుమార్, వొడ్నాల చంద్రిక, మాధవి, సంపెల్లి సంపత్‌రావు, ఎర్రం మహేష్, జిల్లా ఎన్నికల అధికారులు, నాయకులు, మాజీ జెడ్పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్‌లతో పాటు పలువురు బిజెపి నేతలు, నాయకులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి మహోత్సవ కరపత్రాల ఆవిష్కరణ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలో గల శ్రీ మృత్యుంజయ మహాదేవాలయంలో.. మహాశివరాత్రి మహోత్సవ ఆహ్వాన పత్రులను!! ప్రముఖ వేద పండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఎల్ ఎండి కాలనీ నీటి పారుదల శాఖ



ఉద్యోగుల సమిష్టి తో శివాలయం నిర్మించి నేటితో 17 సంవత్సరాలు పూర్తి చేసుకున్నట్లు చెప్పారు. ఈనెల 15న మహాశివరాత్రి పురస్కరించుకొని శివాలయంలో ఉదయం 4 గంటల నుంచి ప్రత్యేక పూజలు ప్రారంభమవుతాయని ఐదు గంటల నుంచి నాలుగు గంటల వరకు అభిషేకాలు నిర్వహిస్తామని చెప్పారు. అలాగే 18న గిరిజా మృత్యుంజయ మహాదేవుల కళ్యాణ మహోత్సవం ఉంటుందన్నారు. అలాగే ఈ ఏడాది సాయంత్రం భస్మాభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేశ్వరం ప్రాజెక్టు ఇంచార్జ్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రావు గుప్తా, నీటిపారుదల శాఖ డిఏస్సీ రాదాకిషన్, ఆలయ కమిటీ చైర్మన్ చల్లా మోహన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి, సంఘం లక్ష్మణరావు, ఆలయ అర్చకులు పురుషోత్తం మిశ్రా, ఇరిగేషన్ ఈఈ సదయ్య, టింగో అధ్యక్షులు గంగారపు రమేష్, ఒంటెల ప్రసాద్, పోలు కిషన్, ఎన్ టి పి ఏ రామచంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ జక్కని శ్రీవాణి, కమిటీ సభ్యులు ధన లక్ష్మీ ్మ, కరుణ, రాధ, బార్గవి, తో పాటు గిరిజా సుహాసిని మహిళా మండలి సభ్యులు ఉన్నారు.

## బిఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు గా "గట్టపల్లి "



తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూర్ ఎమ్మెల్యే డివిజన్ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ గా గట్టపెల్లి దీపక్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్ అందజేశారు. మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదేశాల మేరకు ఈ నియమాకం చేపట్టినట్టు పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన నాయకులందరికీ గట్టేపెల్లి దీపక్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు

కరీంనగర్ లీగల్,ప్రభాతవార్త

:న్యాయవాదుల ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ పిలుపుమేరకు చేవెళ్ల బార్ అసోసియేషన్ సభ్యురాలైన స్వప్న హత్యకు నిరసనగా గురువారం కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులు విధులను బహిష్కరించారు. జిల్లా కోర్టు ఆవరణలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లింగంపల్లి నాగరాజు, కందుల అరుణ్ కుమార్ ల ఆధ్వర్యంలో మహిళా న్యాయవాది స్వప్న హత్యను తీవ్రంగా ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలిపారు. నిందితున్నీ అరెస్టు చేసి, కటిన చర్యలు తీసుకోవాలని, న్యాయ వాదులపై దాడులు అరికట్టాలని, వెంటనే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ చట్టం తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. న్యాయ వాదులు జిల్లా కోర్టు నుండి డా బిఆర్ అంబేద్కర్ చౌరస్తా వరకు ప్లకార్డులు తో వెళ్ళి ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయ వాదులు పెంచాల ప్రభాకర్ రావు, కూర శ్రీనివాస్ రెడ్డి, కల్లేపల్లి లక్ష్మయ్య, సిరికొండ శ్రీధర్ రావు, పెరుక రాజన్న, ముని వేణు గోపాల్, బూడిద మల్లేశ్, ప్రదీప్ కుమార్, లతో పాటు మహిళ న్యాయవాదులు ప్రియాంక, అశ్విని, మల్లీశ్వరి, నిషా సింగ్, శ్రావణి, రేణుక,



## నీటి ఎద్దడి తీర్చుటకు ముందస్తు ప్రణాళిక

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం ముదిమానిక్యం గ్రామంలో రాబోవు వేసవి



కాలం దృష్ట్యా గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా ముందు చూపుతో గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ ఎంపీడీవో టీ విజయ్ కుమార్ , ఎంపీఓ ఖాజా మొయినుద్దీన్ ఆర్డబ్ల్యూఎస్ జ్ఞానేశ్వరి గ్రామ కార్యదర్శి అరుణ్ కుమార్ కలిసి గురువారం రోజున గ్రామాన్ని సందర్శించడం జరిగింది. మిషన్ భగీరథ నీరు గ్రామంలో ప్రతి ఇంటికి అందించాలని వాటర్ ట్యాంక్ వద్ద ఏమైనా లీకేజీలు, గేట్ వాల్స్ సరి చేయడం కోసం, ఎక్స్ రోడ్ వద్ద బోర్ నుండి నేరుగా పైపులైన్ ద్వారా ట్యాంకులోకి నీరు ఎక్కించాలని నిర్ణయించడం జరిగింది. సర్పంచ్ బోయిని రమేష్ గ్రామంలో నీటి బావులను వాటి వాడకమును, నీటి సరఫరాను ప్రతి ఇంటికి చేరుకునే విధంగా చూసుకోవాలని గ్రామ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పూదరి పరశురాములు, వార్డు సభ్యులు శ్రీనివాస్, పోతరాజు మునిందర్, జేరిపోతుల పరశురాములు, మిషన్ భగీరథ ఇంచార్జు లు శ్రీకాంత్ , అనిల్ గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

**మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి.**

మానకొండూర్, ప్రభాతవార్త.

కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. గురువారం 7వ డివిజన్ పరిధిలోని సదాశివపల్లి లో కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థి బండి మమత మల్లేష్ గౌడ్ ను ప్రజలు ఆదరించి అధిక మెజారితో గెలిపించాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మండల కాంగ్రెస్ నేతలతో కలిసి ఇంటింటా తిరుగు జోరుగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాల ఆర్థిక అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని కుల సంఘాల అభివృద్ధి పర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆ దిశగా పని చేస్తున్నదన్నారు. కుల సంఘాలకు ప్రభుత్వ స్థలాలు ఇవ్వడమే కాకుండా వాటి నిర్మాణాలకు నిధులు కూడా మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. కుల సంఘాల భవనాల్లో సంఘాలు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఐక్యతగా ఉండడానికి ఉపయోగపడతాయన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కుల వృత్తులకు మంచి రోజులు వచ్చాయన్నారు. ప్రజాహితం కోసం పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు. ముఖ్యంగా కార్పొరేషన్ ఎన్నికల్లో 7వ డివిజన్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న స్థానికులు బండి మమతమల్లేశంను గెలిపించాలని, చేతి గుర్తుకు ఓట్లేసి సదాశివపల్లి ఓటర్లు తమ ఐక్యతను చాటాలని ఆయన కోరారు. ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలు చెప్పే మాటలను నమ్మవద్దని, కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి సాధ్యమనే విషయాన్ని ప్రజలంతా గుర్తించుకోవాలని కవ్వంపల్లి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశ్, పార్టీ నాయకులు రామిడి తిరుపతి, బండి చంద్రయ్య, మాచర్ల తిరుపతి, గసికంటి సంపత్, ప్రేమ్ కుమార్, మీస సత్యనారాయణ, బుర్ర శ్రీకాంత్, సింగిరెడ్డి అనంతరెడ్డి, ఏనుగు చుక్కారెడ్డి, ఏనుగు ఎల్లారెడ్డి, సింగిరెడ్డి మనోహర్ రెడ్డి, కుల సంఘాల నాయకులు ఎస్. సత్తయ్య, ఉడుత కోటేశ్వర్, నాగెల్లి నర్సయ్య, పాంద్రాల రవి, రాములు, పత్తెం






## హత్య కేసులో ముగ్గురికి జీవిత ఖైదు

**ఒక్కొక్కరికి ..4,500 జరిమానాకీలక తీర్పును వెలువరించిన ప్రిన్సిపల్**

**జిల్లా సెషన్స్ జడ్జి రత్న పద్మావతినేరం చేసిన వారు శిక్ష తప్పించుకోలేరు :**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో జిల్లా ప్రిన్సిపల్సెషన్స్ జడ్జి రత్న పద్మావతి ముగ్గురు నిందితులకు జీవిత ఖైదు శిక్షతో పాటు ఒక్కొక్కరికి ..4,500 జరిమానా విధిస్తూ కీలక తీర్పు వెలువరించారు. కేసు వివరాల్లోకి వెళితే..అగ్గిమల్ల గ్రామానికి చెందిన లక్ష్మి ్మ, తన కుమారుడు తరువేని వెంకటేష్ (26) హత్యకు గురైన విషయమై గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంకటేష్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ మల్కాపురం ప్రాంతంలో నివాసం ఉండేవాడు. అక్టోబర్ 2021 లో ఫోన్ మాట్లాడుకుంటూ ఇంటి నుండి బయటకు వెళ్ళిన వెంకటేష్ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయగా, గ్రామ శివారులోని ఒక పొలం సమీపంలో వెంకటేష్ గొంతు కోసి హత్య చేయబడిన స్థితిలో శవం కనిపించింది. పోలీసుల దర్యాప్తులో, మృతుడు వెంకటేష్‌కు గ్రామానికి చెందిన కొలగాని రాజేందర్‌తో గతంలో వివాదం ఉన్నట్లు గుర్తించారు. అదే ద్వేషంతో రాజేందర్ తన సహచరులు కస్తూరి మల్లేష్, అవుల కిరణ్ కుమార్‌లతో కలిసి వెంకటేష్‌ను హత్య చేసినట్లు నిర్ధారణకు వచ్చారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ కోటేశ్వర్ కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి నిందితులు కొలగాని రాజేందర్ (27), కస్తూరి మల్లేష్ (30), అవుల కిరణ్ కుమార్ (32)లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసులో ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లికార్జున్ మరియు కోర్టు డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టి కీలక ఆధారాలను కోర్టుకు సమర్పించారు. అన్ని సాక్ష్యాధారాలను పరిశీలించిన కోర్టు, ముగ్గురు నిందితులపై నేరం రుజువైనట్లు నిర్ధారించి జీవిత ఖైదు శిక్షతో పాటు ఒక్కొక్కరికి ..4,500 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ మాట్లాడుతూ, సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని, పోలీస్ శాఖ మరియు ప్రాసిక్యూషన్ సమన్వయంతో పటిష్టమైన దర్యాప్తు, న్యాయ నిరూపణ ద్వారా నిందితులకు తప్పనిసరిగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కేసులో నిందితులకు శిక్ష పడటంలో కీలక పాత్ర పోషించిన ప్రభుత్వ పీపీ మల్లికార్జున్, దర్యాప్తు అధికారి ఇన్స్పెక్టర్ కోటేశ్వర్, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కానిస్టేబుల్ ఎం. కిరణ్ కుమార్, కోర్టు కానిస్టేబుల్ శ్రీధర్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## ద్విచక్ర వాహనా దారులు ఇద్దరు మృతి.

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త

మండలంలోని చిన్నరాతుపల్లి కాల్వ శ్రీరాంపూర్ గ్రామాల మధ్య ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఓదెల మండలం పోత్కపల్లి గ్రామానికి చెందిన పచ్చిక ఫణిందర్ రెడ్డి.(28) పెదరాత్ పల్లి సోలార్ పవర్ ప్లాంట్ లో పనిచేసే స్వగ్రామం పో త్కపల్లి కి వెళ్తుండగా పెద్ద రాత్ పెల్లికి చెందిన బొజ్జం సురేష్ (27) కాల్వ శ్రీరాంపూర్ నుండి పెద్ద రాతిపల్లి కి వెళ్తుండగా చిన్న రాతి పల్లి గ్రామ సమీపంలో ఎదురు ఎదురుగా రెండు వాహనాలు ఢీకొనడంతో బొజ్జం సురేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. పనిందర్ రెడ్డిని చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. సంఘటన స్థలానికి మండల ఎస్సై వెంకటేష్. ఏఎస్ఐ నీలిమ చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బావిలో పడి ఆత్మహత్య చేసుకున్న వృద్ధురాలు

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రానికి చెందిన పనాస చేరలమ్మ తండ్రి లింగయ్య వయసు 74 ఓదెల అను ఆమెకు వివాహమైనది సరిగా కంటి చూపు లేకపోవడం వల్ల విడాకులు అయి అప్పటినుంచి సోదరుడు పనస రాజయ్య ఇంటి వద్ద ఉంటుంది ఆమెకు కొంతకాలంగా మూత్ర సంబంధిత వ్యాధితో బాధపడుతుంది కంటి చూపు సరిగా లేకపోవడం అలాగే మూత్ర సంబంధిత వ్యాధితో బాధపడడం వల్ల జీవితంపై విరక్తి చెంది గురువారం ఉదయం తన సోదరుడైన పనస రాజయ్య ఇంటి వద్ద గల బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నది అని ఆమె సోదరుడైన పనాస రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోత్కపల్లి ఎస్సై దీకొండ

## కోరుట్ల అయ్యప్ప దేవాలయంలో వైభవంగా ఉత్తర నక్షత్ర వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



మన పరిసరాల్లో ఎక్కడ లేని విధంగా నైరుతి దిశలో గుట్ట పైన అయ్యప్ప దేవాలయం ఉండడంతో పాటు అనుబంధ దేవాలయాలు గణపతి, సుబ్రహ్మణ్య, సరస్వతీమాత, ఆంజనేయ, నవనాగులు, రాహు కేతు సహిత శనైశ్చర దేవాలయం తో పాటు సకల దేవతా స్వరూపమైన గోమాతలతో గోశాల ఉండడం గుట్ట చుట్టూ ప్రదక్షిణ చేసే దారి ఉండడం మన ప్రాంత ప్రజల పూర్వజన్మ సుకృతమని ఆలయ అర్చకులు పాలేపు రామ శర్మ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివునికి ప్రీతికరమైనది గిరి ప్రదక్షిణ అని, శివ తనయుడైన అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రమైన ..ఉత్తర నక్షత్రం రోజున గిరి ప్రదక్షిణ చేయడం వల్ల సర్వ బాధలు తొలగి, సుఖసంతోషాలు చేకూరుతాయన్నారు. ఉత్తర నక్షత్రాన్ని పురస్కరించుకుని స్వామి మూలమూర్తికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించిన అనంతరం కోరుట్ల, నాగులపేట, సంగెం, కథలాపూర్, మాదాపూర్.. నుండి విచ్చేసిన భక్తులు అయ్యప్ప గిరి ప్రదక్షిణ చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అంబటి శ్రీనివాస్, భక్తులు తోట రాజు, నరేష్, నరసయ్య లతో పాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తొలి మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ

మేడిపల్లి, ప్రభాతవార్త:

మేడిపల్లి మండల పరిధిలోని వల్లంపల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధి దిశగా మరో కీలక మైలురాయిని చేరుకుంది. మండలంలోనే తొలిసారిగా మంజూరైన మహిళా సమాఖ్య విలేజ్ ఆర్గనైజేషన్ భవన నిర్మాణానికి అధికారులు, ప్రజాప్రతినిధులు గురువారం భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు ఈ భవనం ఎంతగానో దోహదపడుతుందని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో మహిళా సంఘాల కార్యకలాపాలకు ఇది కేంద్రంగా మారనుందని పేర్కొన్నారు. భూమి పూజ అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి అంజుమ, మండల పంచాయతీ అధికారి నీరజ, సర్పంచ్ సట్ట భూమేష్ కలిసి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను సందర్శించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి పనుల పురోగతి, నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ అంజుమ మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకుని అన్ని నిర్మాణాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఎక్కడా నాణ్యతలో రాజీ పడకుండా చూడాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోర్తి గోపి రమ్య, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ రాజ్ ఏఈ విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఐకేపీ సీసీ విద్యాసాగర్, మహిళా సంఘాల ప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## మామిడి తోటల పరిశీలన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలోని పలు గ్రామాల్లోని మామిడి తోటలను జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ పర్యవేక్షించారు. ఈ సంవత్సరం వాతావరణ పరిస్థితులు మామిడి తోటలకు అనుకూలంగా ఉండడం, జగిత్యాల జిల్లా మామిడి రైతులు అప్రమత్తంగా ఉండి ముందస్తుగా సస్యరక్షణ చర్యలు, సకాలంలో పురుగు మందులు స్ప్రే చేయడం, సమయానుకుల నీటి తడులు ఇవ్వడం వలన మామిడితోటలలో విపరీతంగా పూత రావడం జరిగిందన్నారు. ప్రస్తుతం తెల్ల పూత దశ నుండి నల్ల పూత దశకు చేరుకుని మడిపోయిన పూత రాలిపోయి జొన్న గింజ సైజ్ లో మామిడి పిందెలు కనబడతాయని, అధిక పూత రావడం వలన పూత రాలడం సహజంగానే జరుగుతుందన్నారు. రైతులు ఈ విషయంలో దిగులు చెందవద్దని, కొన్ని తోటలలో పచ్చి పూత దశలో అధికంగా నీరు పారించిన తోటలలో తేనేమంచు పురుగు కనబడుతోందన్నారు. గాలి చొరబడకుండా విపరీతంగా పూత రావడం వలన దోమ ఉధృతి కూడా ఉంటుంది వీటి నివారణకు వేపనూనె 10000 పిపిఎం లీటరు నీటికి 1ఎంఎల్ చొప్పున , టోల్ఫెన్ ఫైరైడ్ 1 ఎంఎల్, ప్రొఫైకొనజోల్ 1ఎంఎల్, ప్లానోఫిక్స్ 0.2 ఎంఎల్ చొప్పున కలిపి పూత రాలకుండా చేసుకోవాలని తెలిపారు , ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి శ్యామ్ ప్రసాద్ , కోరుట్ల హెఈఓ అన్వేష్ , అభ్యుదయ రైతు మిట్టపల్లి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

## అవగాహన లేకపోవడంతోనే జీర్ణకోశ సమస్యలు

### యశోద ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్

### మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ కిరణ్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త




అవగాహన లేకపోవడవతోనే మానవులకు జీర్ణకోశ సమస్యలు అధికమవుతున్నాయని సోమాజీగూడ యశోద ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ కిరణ్ పెద్ది పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో గురువారం నిరుపేదలకు సోమాజీగూడ యశోడ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని కిరణ్ పెద్ది ఆధ్వర్యంలో నిర్వహించారు. జీర్ణ కోశ సమస్యలపై అవగాహన కల్పించి మాట్లాడారు. జీ కోశ సమస్య ఉన్న రోగులకు సాధారణ కడుపు నొప్పితో మొదలై కాలేయం వరకు వెళుతుందన్నారు. ఇలాంటి సమస్య ఉన్న రోగులకు యశోద ఆనుపత్రి ఆధ్వర్యంలో ఆధునాతన, సాంకేతిక, అనుభవజ్ఞులైన నిపుణుల ఆధ్వర్యంలో చికిత్సలు అందిస్తున్నట్లు వివరించారు. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల రోగులకు సమగ్ర జీర్ణకోశ సంరక్షణలో సరికొత్త ప్రమాణాలతో సేవలు అందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యశోద ఆసుపత్రి సీనియర్ మేనేజర్ సుధీర్ రెడ్డి, మేనేజర్ హరీష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కోరుట్ల వార్త

## హద్దులు నిర్ణయించేందుకు వచ్చిన అధికారులు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయము నకు చెందిన అయిలాపూర్ రోడ్ లో గల భూమిలో టీటీడీ నిధులచే నిర్మించిన కళ్యాణ మండపం నకు హద్దులు నిర్ణయించుటకు తిరుమల తిరుపతి దేవస్థానం నుండి అధికారులు డిఇ నాగరాజు, ఎఇ నాగరాజులు వచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలోని హద్దులను, పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ అధికారి, జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ రాజ మొగిలి, ఇఓ ఎం. విక్రమ్ ఆలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్యా, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గొడికె రాములు, చిలువేరి విజయ్ కుమార్, శ్రీమతి చిట్యాల పద్మ, జూనియర్ అసిస్టెంట్ పి. నర్సయ్యా తదితరులు పాల్గొన్నారు.

## కట్లకుంట బీసీ సంక్షేమ సంఘం మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

మేడిపల్లి, ప్రభాతవార్త :



కట్లకుంట బీసీ సంక్షేమ సంఘం ఆద్వర్యంలో సంఘ అధ్యక్షులు శ్రీపతి దామోదర్, వ్యవస్థాపక అధ్యక్షులు బెజ్జారపు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మానవతా సేవా కార్యక్రమం నిర్వహించారు. కొద్ది రోజుల క్రితం మృతి చెందిన దూదేకుల మాసూమ్ భాయ్ కుటుంబాన్ని సంఘ నాయకులు కలిసి, బియ్యం బస్తా తో పాటు నిత్యవసర వస్తువులు అందించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా సంఘ కార్యవర్గ సభ్యులు కట్ట రమేష్, మాదాసు రవి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. కష్టకాలంలో సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ప్రముఖులు ఎలిగేటి అంజయ్యా, వడ్ల పెద్ద రాజన్న, గాజోజీ హమంత చారి, శ్రీరాముల విజయ్, పిప్పెర అశోక్, మర్రిపెల్లి సత్తయ్యా, సజ్జు, దూదేకుల సంఘం పెద్దమనుషులు మహమ్మద్, రహీం, నౌసిర్ మరియు ముస్లిం పెద్దమనుషులు మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో ప్రాణం పోసిన కానిస్టేబుల్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..

జగిత్యాల పట్టణం శాంతిభద్రతల పరిరక్షణలోనే కాదు, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలోనూ తాము ముందుంటామని జగిత్యాల పట్టణ కానిస్టేబుల్ జీవన్ నిరూపించారు. జగిత్యాల మాతా శిశు ఆరోగ్య కేంద్రం లో చికిత్స పొందుతున్న మూడు ఏళ్ల చిన్నారికి!!రక్తం ఎక్కించాలని వైద్యులు సూచించారు. అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరమవ్వగా, కుటుంబ సభ్యులు రక్తం కోసం ప్రయత్నించినప్పటికీ సకాలంలో దొరకకపోవడంతో ఆందోళన చెందారు. ఈ విషయం తెలుసుకున్న జగిత్యాల టౌన్ కానిస్టేబుల్!!జీవన్, వెంటనే స్పందించి ఆసుపత్రికి చేరుకొని. ఓ పాజిటివ్ రక్తాన్ని దానం చేసి చిన్నారి ప్రాణాలు కాపాడారు. విధి



నిర్వహణలో ఉంటూనే, సమయానికి స్పందించి మానవత్వాన్ని చాటుకున్న కానిస్టేబుల్ జీవన్‌ను చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు, స్థానికులు కొనియాడారు అత్యవసరంగా రక్తం అవసరమైన వేళ కానిస్టేబుల్ జీవన్ స్పందించిన తీరు అందరినీ ఆకట్టుకుంది.

# మంథని మున్సిపల్ లో వేడెక్కిన రాజకీయం

## మంత్రి శ్రీధర్ బాబు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పోటాపోటీ ప్రచారం

మంథని ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మంథని మున్సిపాలిటీ లో ఎన్నికల కాంగ్రెస్, టిఆర్ఎస్ ప్రచారంలో రెండు పార్టీలు దూసుకు పోతున్నాయి. మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు నియోజకవర్గ కేంద్రమైన మంథని మున్సిపాలిటీని ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడానికి తీవ్ర స్థాయిలో ప్రయత్నం చేస్తున్నారు. దీనిలో భాగంగా రెండు రోజులపాటు మంథని పట్టణం లో పలు వార్డులో పాదయాత్ర చేసి ప్రజలను నేరుగా కలుసుకుంటూ వారికి అండగా ఉంటానని భరోసా ఇస్తున్నారు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ పట్టం కట్టాలని ప్రజలకు కోరుతున్నారు. అదే విధంగా ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ సైతం తామేమి తక్కువ కాదని టిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ మంథని మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రచారం చేయటంతో పాటు బహిరంగ సభను



సైతం ఏర్పాటు చేశారు. ఇరు పార్టీల ప్రజా ప్రతినిధులు , రాష్ట్ర నాయకులు మంథని పై ప్రత్యేక దృష్టి సారించడం తో ఒక్క సారిగా ఎన్నికల వేడెక్కింది. గత మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగర వేయడంతో ఈసారి తిరిగి మళ్లీ జెండా ఎగర వేయడానికి టిఆర్ఎస్ పార్టీ ప్రయత్నిస్తుంది . కాగా అధికార కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితిలో నైనా మున్సిపాలిటీ పైన కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మంథని పట్టణంలో పోటాపోటీగా సాగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఏ పార్టీకి పై చేయి అవుతుందో వేసి చూడాలి.

## మున్సిపల్ కార్యాలయంలో రాజకీయ పార్టీలతో సమావేశం

పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

కమిషనర్ ఆకుల వెంకటేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సాధారణ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ పలు కీలక సూచనలు చేశారు. వార్డుల వారీగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు రిటర్నింగ్ ఆఫీసర్ల వద్ద అందుబాటులో ఉన్నాయని, ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు సంబంధిత అధికారులను సంప్రదించి తమ ఓటు హక్కును పొందవచ్చని తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ బాక్సును ఈ నెల 13022026న ఓట్ల లెక్కింపు రోజున ఏజెంట్ల సమక్షంలో తెరుస్తామని స్పష్టం చేశారు. నాయకుల సమక్షంలోనే బాక్సును తనిఖీ చేసి సీల్ వేశారు. అదేవిధంగా, వార్డుల వారీగా పోలింగ్ చిట్టీలను వార్డ్ ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలు, బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్, మాస్టర్ ట్రైనర్ కృష్ణ రెడ్డి, మున్సిపల్ అకౌంటెంట్ నాగవేణి, కిరణ్‌తోపాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు భరోసా

నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ ఉదారత

విషాదంలో ఉన్న కుటుంబాలకు బాసట

సామాజిక సేవే లక్ష ్యం సర్పంచ్ సంపత్ కుమార్



**జూలపల్లి, ప్రభాతవార్త:**తెలుకుంట గ్రామంలో ఇటీవల మృతి చెందిన తీగల రాజేశ్వరి (భర్త మల్లేశం),అలాగే కాల్వ లస్మయ్య వారి కుమారుని తో పాటు చదువుకున్న పదవ తరగతి బ్యాచ్ (1992 93) విద్యార్థులు 12,500 / రూ,, ఆర్థిక సహాయాన్ని సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ చేతుల మీదుగా వారి కుమారునికి అందించారు.ఆ కుటుంబాలను నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు మానవతా దృక్పథంతో పరామర్శించి,వారికి అండగా నిలిచారు.ఆయా కుటుంబాలలోని విషాద పరిస్థితులను తెలుసుకున్న ఫౌండేషన్,వారిని ఓదార్చడమే కాకుండా తక్షణ సహాయంగా ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం పంపిణీ చేసి తమ ఉదారతను చాటుకుంది.ఈ సేవా కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ పాల్గొని, ఆపదలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు , గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాధితులకు తమ సానుభూతిని తెలియజేశారు.నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ సామాజిక బాధ్యతను నెరవేరుస్తున్న నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ చైర్మన్ నాంపల్లి స్వామిని రాజేశ్వరి, లస్మయ్య కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.గ్రామ ప్రజలు సైతం ఫౌండేషన్ చేస్తున్న ఇటువంటి స్వచ్ఛంద కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బాధిత కుటుంబాన్ని ఓదార్చిన మంత్రి దుద్దిళ్ల

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయ పరిధిలోని గోకుల్ నగర్ చెందిన బాదం రవికిరణ్ పురుగుల మందు సేవించి మృతి చెందగా గురువారం కల్వచర్ల గ్రామంలో అంతిమయాత్రలో మంత్రి దిద్దిన శ్రీధర్ బాబు పాల్గొని మృతునికి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. మృతుడు రవి కిరణ్ మృతి పట్ల ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ అంతిమయాత్రలో గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి పాల్గొన్నారు.

## సింగరేణిలో 'ప్లే డే' రద్దుపై తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దు

**రామగిరి, ప్రభాతవార్త:** సింగరేణిలో 'ప్లే డే' రద్దు ప్రతిపాదన ఉందంటూ వస్తున్న వార్తలను సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) తీవ్రంగా ఖండించింది. గత నెల జనవరి 24, 25 తేదీల్లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి కొత్తగూడెం పర్యటనలో సంస్థ భవిష్యత్తుపై సమీక్ష నిర్వహించారే తప్ప, ఎక్కడా ప్లే డేలను తగ్గించాలని కానీ, రొటేషన్ విధానం అమలు చేయాలని కానీ ప్రస్తావించలేదని సంఘం నాయకులు స్పష్టం చేశారు. స్వార్థ ప్రయోజనాల కోసం చూస్తున్న సంఘాలు అవగాహన లేకుండా చేస్తున్న ఈ అబద్ధపు ప్రచారాలు కార్మికుల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి పర్యటన సమయంలో పద్మావతి ఖనిలో 300 మందికి పైగా కార్మికులు ప్లే డే అలవెన్సులతోనే విధులు నిర్వహించడమే ఈ ప్రచారం అవాస్తవమనడానికి నిదర్శనమని వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) ఆర్జీ3 ఏరియా ఉపాధ్యక్షులు అరుకల ప్రసాద్, బ్రాంచ్ కార్యదర్శి రౌతు రమేష్ పాల్గొని ఈ విషయాలను వెల్లడించారు.

## ఆర్జీ-I లేడీస్ క్లబ్ బొమ్మల కొలువుకు అభినందనలు

ఇల్లంద్ క్లబ్‌లో అభినందన కార్యక్రమం

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** ఆర్జీ-1 ఏరియా లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో గత నెల నిర్వహించిన బొమ్మల కొలువు కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా ఇల్లంద్ క్లబ్‌లో అభినందన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్, ఆర్జీ రీజియన్ క్వాలిటీ జనరల్ మేనేజర్ సుజోయ్ మజుందర్, రెస్క్యూ జనరల్ మేనేజర్ శ్రీనివాస రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొమ్మల కొలువులో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు అద్భుతంగా ప్రతిబింబించాయని పేర్కొన్నారు. పురాతన చేతి పనిముట్లు, చేదా బావి, వరి నాటు దృశ్యాలు, సంక్రాంతి భోగి మంటలు, లేడీస్ క్లబ్ సభ్యులు ప్రదర్శించిన దశావతారాల ప్రదర్శన, వివిధ నృత్యాలు, సమ్మక్క-సారలమ్మ గద్దెలు, ప్రాచీన వస్తువుల ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయని తెలిపారు.పల్లెటూరి వాతావరణాన్ని సృష్టించి, పూర్వపు చరిత్రను నేటి తరానికి తెలియజేసేలా బొమ్మల కొలువు రూపుదిద్దుకుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన లేడీస్ క్లబ్ సభ్యులు, సహకరించిన అధికారులు, ఉద్యోగులు, సివిల్, ఫారెస్ట్, వర్క్‌షాప్ విభాగాల సిబ్బంది, పెయింటర్లు, నృత్య కొరియోగ్రాఫర్లు, నృత్య గురువులు, కమ్యూనికేషన్ సెల్ సభ్యులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు.

## సీఎం హోదాకు తగ్గట్టు మాట్లాడు రేవంత్ రెడ్డి

సీఎం పైమండిపడ్డ వెలమ సంఘం సభ్యులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త,:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హోదాకు తగ్గట్టుగా మాట్లాడాలని జగిత్యాల వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు అయిల్నేని సాగర్ రావు అన్నారు. గురువారం పద్మనాయక కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడ సభలో వెలమ జాతిని కించపరిచే విధంగా మాట్లాడారని మండిపడ్డారు. ఆయనకు కేసిఆర్ కు ఏమైనా ఉంటే పర్సనల్గా చూసుకోవాలి కానీ ఒక జాతికి సంబంధించి మాట్లాడితే చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. జాతిని కించపరిచే విధంగా రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని లేనియెడల లీగల్ గా చర్యలను తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మనాయక సంక్షేమ మండలి సభ్యులు వేణుగోపాల్ రావు,పురుషోత్తం రావు,దివాకర్ రావు,కమలాకర్ రావు,కృష్ణ రావు,రవీందర్ రావు,ప్రశాంత్ రావు,అజయ్ రావు,సురేందర్ రావు,అనిల్ రావు,రాం ప్రసాద్ రావు,విజయ రంగ రావు,గంగారావు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ముగిసిన నలందా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** నలంద డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లచే 30 జనవరి శుక్రవారం నుండి ఏర్పాటుచేసిన ఏర్పాటు చేసిన ప్రత్యేక శీతాకాల శిబిరం జగిత్యాల మండలం అంబర్పేట గ్రామంలో ముగిసినది. విద్యార్థులు గ్రామంలో స్వచ్ఛభారత్ నిర్వహించి పారిశుద్ధ్య కార్యక్రమాలలో మరియు అంబారిపేట శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో మూడు రోజులు సేవ, గ్రామ స్థితిగతులపై ప్రత్యేక సర్వేను నిర్వహించారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాతవాహన యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈ మనోహర్ గారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను క్రమం తప్పకుండా ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమాలలో భాగస్వాములను చేస్తున్న కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్, కళాశాల ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ జగదీశ్వర్ లను అభినందిస్తూ విద్యార్థులకు ఎన్ ఎస్ ఎస్ ద్వారా వచ్చే ప్రయోజనాలను ఎన్ ఎస్ ఎస్ యొక్క ఉద్దేశాలను విద్యార్థులు సమాజ సేవలో భాగం కావడం వల్ల వారి వ్యక్తిత్వ నిర్మాణంలో ఎలాంటి నిర్ణయాత్మక మార్పులు వస్తాయని విద్యార్థులలో ఏర్పడే సామాజిక, స్పృహ దేశభక్తి గురించి వివరించి విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ సర్టిఫికెట్స్ గ్రామస్తుల తరఫున జ్ఞాపికలను అందజేశారు. అంబర్పేట గ్రామ సర్పంచ్ గోడిసెల గంగాధర్ మాట్లాడుతూ నలంద కళాశాల విద్యార్థులు తమ గ్రామ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని గ్రామస్తుల అభిమానాన్ని చూరగొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో అంబారిపేట ఉప సర్పంచ్ గంగాధర్, వెంకటేశ్వరస్వామీ దేవస్థానం కమిటీ చైర్మన్ నారాయణ, ఉప చైర్మన్ శేఖర్, కార్యదర్శి నవీన్, మహిళా సంఘాల అధ్యక్షులు శ్రీమతి కళావతి, గ్రామ కార్యదర్శి రమేష్, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి మృతి పట్ల ఖమ్మంపల్లి గ్రామస్తుల కొవ్వత్తుల నివాళి

ముత్తారం, ప్రభాతవార్త:

మంథని మాజీ శాసన సభ్యుడు చందుపట్ల రాంరెడ్డి గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల సంతాపం తెలుపుతూ ఖమ్మంపల్లి గ్రామస్తులు కొవ్వత్తులతో నివాళి అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్క రాజేశ్వరీ రాజయ్య, ఉప సర్పంచ్ కారుకూరి సతీష్, మాజీ ఎంపిపి చంద్రగిరి పద్మ దుర్గయ్య, మాజీ ఎంపిటిసిలు అల్లం తిరుపతి, బండారి సుధాకర్, మాజీ సర్పంచ్ జక్కుల సదయ్య గౌడ్, కెక్కర్ల శ్రీనివాస్, మొగిలి, సదయ్య, కొమురవెల్లి, కన్నం సత్యనారాయణ, శంకర్, సమ్మయ్య, నర్సయ్య, లక్ష్మిరాజం, రవి, సమ్మయ్య, బానయ్య, శ్రీనివాస్, రమేష్ తదితరులున్నారు.

## గూమ్లాపూర్ సభలో సీఎం హామీలు..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం గూమ్లాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన-ప్రగతి బాట బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల అభివృద్ధిపై కీలక హామీలు ఇచ్చారు.సభలో ప్రసంగించిన సీఎం రేవంత్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు అందజేశారని తెలిపారు. జగిత్యాల యావర్ రోడ్డు విస్తరణకు వినతి అందిందని, ఆ రోడ్డును తప్పకుండా విస్తరిస్తామని హామీ ఇచ్చారు.

# ఎన్నికల నిబంధనలు ఉల్లంగిస్తే చర్యలు తప్పవు

**ముస్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా వాహన తనిఖీలు.**

**మెట్ పల్లి చెక్ పోస్ట్ సందర్శించిన ఎస్ పి. -జిల్లా ఎస్.పి అశోక్ కుమార్.**

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** ముస్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ విధించిన నిబంధనలు ఉల్లంగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ అన్నారు. ఈసందర్భంగా ఎన్నికల సందర్భంగా మెటుపల్లి శివారులో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గురువారం సందర్శించి, వాహనాల తనీకి విధానం పరిశీలించారు. అనంతరం ఎస్ పి అశోక్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో ముస్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని, అక్రమ నగదు, మద్యం, ఉచిత పంపిణీలు, ఇతర ప్రలోభాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో అనుమానాస్పద వాహనాలు, అక్రమ నగదు, మద్యం తదితర నిషేధిత వస్తువుల రవాణాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సరైన ఆధారాలు లేకుండా భారీ మొత్తంలో నగదు తీసుకెళ్తే సీజ్ చేయడం జరుగుతుందని, అత్యవసర అవసరాల కోసం నగదు తీసుకెళ్తే తగిన బిల్లులు, సంబంధిత పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కీలక ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిరంతర వాహన తనిఖీలు కొనసాగుతాయని, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రజలు శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. జిల్లా ఎస్పీ వెంట డీఎస్పీ రాములు, మెట్‌పల్లి సీఐ అనిల్ కుమార్, ఎస్ఐ కిరణ్ కుమార్, చెక్‌పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



# దొంగతనాల కేసులో నిందితుల అరెస్ట్

**15 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం.**

**జిల్లా ఎస్.పి అశోక్ కుమార్.**




మెట్ పల్లి, ప్రభాతవార్త: మెటుపల్లి పరిసర ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 15 తులాల బంగారు ఆభరణాలు, 32 తులాల వెండిని స్వాధీనం చేసుకున్నట్లు జగిత్యాల జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ పేర్కొన్నారు. మెటుపల్లి డీఎస్పీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ దొంగతనాలకు సంబందించిన వివరాలు వెల్లడించారు. వివరాల్లోకి వెలితే.. గతనెల 20న మెట్పల్లి లోని ఎస్ఆర్ఎస్పి కెనాల్ వద్ద దోబీఘాట్ ప్రాంతంలో మహిళ మెడలో నుండి బంగారు చైన్, అదే నెల 25న దుబ్బవాడలో మహిళను బెదిరించి బంగారం చైన్ ఎత్తుకెళ్లిన ఘటనలో ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించి నట్లు ఎస్ పి తెలిపారు. ఇందులో భాగంగా మెట్పల్లి బస్టాండ్ వద్ద నిజామాబాద్ కు చెందిన పండుగ రమేష్, పల్లెపు రమేష్ అనుమానాస్పదంగా కనిపించడంతో.. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా పై దొంగతనాలకు పాల్పడినట్లు




ఒప్పుకున్నారన్నారు. నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు గుంజే గంగాధర్, ఒర్సు గంగమణి, గైని కిరణ్, పెద్దూరి మల్లేశ్వరి లను కూడా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. కాగా దొంగలించిన సొత్తులో 2,3 తులాల నక్లేస్ లు, 1తులం చైన్, అరతులం ఉంగరాలు మెట్పల్లి పట్ట ణానికి చెందిన రాకేష్ అనే స్వర్ణకారుడికి విక్రయించినట్లు తేలడంతో, నగలు స్వాదీనం చేసుకుని, అతన్ని కూడా అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి కేసులో మొత్తం ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి మొత్తం 15 తులాల బంగారం, 32 తులాల వెండి, ఒక ఇనుప రాడును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇట్టి కేసును చేధించిన మెట్పల్లి పోలీసు లకు ఎస్పీ రివార్డులను అందించారు. ఈ సమావేశంలో డీఎస్పీ రాములు, సీఐ అనిల్ కుమార్, ఎస్ఐలు కిరణ్ కుమార్, అనిల్, నవీన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. స్వర్ణకారుడి పై అక్రమ కేసు పట్ల ఆందోళన.. దొంగి లించిన బంగారు ఆభరణాలు స్థానిక స్వర్ణకారుడు కొనుగోలు చేసాడని, అతడి ని మూడు రోజులు పోలీసుల అదుపులో ఉంచి, అక్రమ కేసు నమోదు చేసారని, అతని భార్య పేర్కొనగా.. స్వర్ణకారులు పోలీసులతో వాదనకు దిగారు. కాగా స్వర్ణకారుడి పై పూర్తి ఆధారాలతో కేసు నమోదు చేసామని, మూడు రోజులు అదుపులో ఉంచలేమని, ప్రతీ రోజు సాయంత్రం ఇంటికి పంపామని పోలీసులు పేర్కొన్నారు.

# గ్యారెంటీ లేని సి.పి.ఎస్ రద్దు చేయాలి

**ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయించాలి..**

**డిల్లీ ధర్నా లో పాల్గొన్న జగిత్యాల జిల్లా ఎస్టియు నాయకులు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ..ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండి మినహాయింపు, ఎన్పీఎస్ రద్దు, ఎస్జిటి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు డిమాండ్ , పాఠశాలల విలీనం రద్దు కోరుతూ డిల్లీ లో ఆల్ ఇండియా టీచర్స్ జే ఏ సి ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో స్టేట్ టీచర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా శాఖ పక్షాన పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వివిధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా శాఖ ఎస్టియు అధ్యక్షులు బైరం హరికిరణ్ , ప్రధాన కార్యదర్శి పాలేపూ శివరామకృష్ణ మాట్లాడుతూ గ్యారెంటీ లేని మార్కెట్ ఆధారిత పెన్షన్ రద్దుచేయాలని, శాస్త్రీయత పాటించకుండా బలవంతంగా రుద్దుతున్న టెట్ పరీక్ష నుండి ఇన్ సర్వీసు ఉపాధ్యాయులను మినహాయించాలని , ఎస్ జీ టి ఉపాధ్యాయులకు ఎం. ఎల్. సి ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని, పాఠశాలల విలీనం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా లో పాల్గొనడం జరిగిందని వారు తెలిపారు.. ఎండపల్లి, రాయికల్, ధర్మపురి మండలాల అధ్యక్షులు నాగం రమేష్ , విద్యామని కృష్ణ, సాయి దివ్య, గుర్రం స్వప్న, దివ్య తదితరులు ఉన్నారు...




# మెట్‌పల్లి వార్త



## నేడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పర్యటన

**నటీఆర్పి రాష్ట్ర కార్యదర్శి హన్మాండ్లు.**




**మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :** మెట్‌పల్లి, కోరుట్ల ముస్సిపాలిటీలలోని వివిధ వార్డులు, పరిసర ప్రాంతాల్లో పోటీ చేస్తున్న ఎస్సీ, బీసీ, మైనారిటీ, స్వతంత్ర అభ్యర్థులకు వెన్నుదన్నుగా నిలిచేందుకు టీఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న శుక్రవారం మెట్పల్లి, కోరుట్ల ముస్సిపాలిటీల లో పర్యటిస్తున్నట్టు టిఆర్పి రాష్ట్ర కార్యదర్శి ఆకుల హనుమాండ్లు గురువారం పట్టణంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోరుట్ల, మెట్పల్లి ముస్సిపాలిటీలలో పోటీ చేస్తున్న టిఆర్పి అభ్యర్థుల మద్దతుకై ప్రచారం చేస్తూ, ఓటు హక్కును వినియోగించుకొని టిఆర్పి పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను ఓటర్లను కోరనున్నారని తెలిపారు. మెట్‌పల్లి, కోరుట్లలో బహుజన రాజ్యాధికారం కోసం, సామాన్యుల గెలుపు కోసం జరిగే ఈ కార్యక్రమంలో అణగారిన వర్గాల బిడ్డలందరూ భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా హనుమాండ్లు కోరారు .ఇట్టి అవకాశాన్ని ఇండిపెండెంట్ అభ్యర్థులు వినియోగించుకొని మీ గెలుపు జెండాను ఎగరవేయాలని కోరారు. ఈ సమావేశంలో టిఆర్పి కౌన్సిలర్ అభ్యర్థులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:**



అడవి పందుల బెడద ఎక్కువగా ఉందని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధి గ్రామమైన రాజేశ్వరావుపేట గ్రామానికి చెందిన మృతుడు సబ్బని గణేష్ 36 సం అనునతను అక్కవత్తుల వినోద్, కోట సురేష్ మరి కొంతమంది కలిసి అడవ్నిపదుల కాపల కోసం ఈనెల 4న రాత్రి సమయంలో వారి వారి తోట వద్దకు వెళ్లి బల్బు పెట్టుకుందామని బైర చిన్న ఎర్రన్న వ్యవసాయ భూమిలో గల 11 కెవి ట్రాన్స్ఫార్మర్ కి అది ప్రమాదమని కరెంట్ షాక్ వస్తే మనుషులు చనిపోతారని తెలిసి కూడా వినోద్, సురేష్ లు వైర్ ని ట్రాన్స్ఫార్మర్ కి తగిలిస్తుండగా అదే సమయంలో మృతుడు సబ్బని గణేష్ బల్బు పెడదామని హోల్డర్ ను పట్టుకోగా విద్యుత్ ఘాతానికి గురైయ్యాడు. దీంతో వెంటనే మెట్పల్లి హాస్పిటల్ కి తరలిస్తుండగా మృతి చెందినట్లు మృతుడి భార్య సబ్బని లహరి ఫిర్యాదు మేరకు నిందితులు అక్క వత్తుల వినోద్, కోట సురేష్ లపై ఇబ్రహీంపట్నం ఎస్సైనవీన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థులకు క్విజ్ పోటీలు

**చందుర్తి ప్రభాత వార్త** జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా చందుర్తి మండలంలోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి వినయ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని, జిజ్ఞాసను, పోటీ తత్వాన్ని పెంపొందించడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. పోటీల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి కాంప్లెక్స్ స్థాయి ఈ నెల 17 న మండలంలోని అన్ని పాఠశాల సముదాయాల పరిధిలో 3, 4, 5వ తరగతి విద్యార్థులకు పోటీలు నిర్వహించ బడతాయన్నారు. కాంప్లెక్స్ స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు ఈ నెల 25 న మండల స్థాయిలో తుది పోటీలు నిర్వహిస్తారన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రం విజేతలకు జ్ఞాపికలు అందజేస్తామన్నారు.

## తాగునీటి ఎద్దడికి నివారణ చర్యలు తీసుకోవాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

వేసవి కాలము సమీపిస్తున్న దృష్ట్యా తాగునీటి ఎద్దడికి ఆయా గ్రామాల సర్పంచ్ లు, కార్యదర్శులు ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్ పిలుపునిచ్చారు. మండల అభివృద్ధి అధికారి రాజేందర్ అధ్యక్షతన గురువారము గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సర్పంచ్ లు, కార్యదర్శులతో కార్యచరణ ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. నీటి కొరత ఉన్న గ్రామాలలో ముందస్తు అప్రమత్తమై నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. నీటి కొరత ఉన్నట్లయితే అందుకు తీసుకోవలసిన చర్యలపై అధికారులకు సూచించాలన్నారు. అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. వేసవిలో నీటి కొరత లేకుండా చూసుకోవలసిన బాధ్యత ఆయా గ్రామాల సర్పంచ్ లు కార్యదర్శులపై ఉందని వివరించారు.



నీటి ఎద్దడి నివారణకు ఎలాంటి నిధుల కొరత లేదని పేర్కొన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు కార్యదర్శులు వేసవిలో నీటి కొరత రాకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలి కోరారు. సమావేశంలో ఇఈ సుమలత, డిఈ రాము, డిఈఈ పావని, డిఆర్డిఏ జయసుధ, ఎంపీఓ సుధాకర్, ఏఈలు ప్రేమ్ చందర్, వేణులతోపాటు పలు గ్రామాల సర్పంచ్ లు, కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళికి అనుగుణంగాఅధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సూచించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జోనల్ ఆఫీసర్స్, ఆర్ఓలు, ఏఆర్ఓలు, పీఓలు, ఏపీఓలకు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిజాయితీగా ఎంతో జాగరూకతతో నిర్వర్తించాలని ఆదేశించారు. నియమ, నిబంధనల స్పష్టమైన అవగాహన ఉండాలని, ఎస్ ఈ సీ హ్యాండ్ బుక్ వెంట ఉండాలని సూచించారు.ఎస్ ఈసీ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని వివరించారు.సిరిసిల్లలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది ఎన్నికల సామగ్రితో వారికి కేటాయించిన వాహనాల్లోనే వెళ్లాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రంలో ఎన్నికల రోజున అన్ని ఏర్పాట్లను సరి చూసుకోవాలని సూచించారు. ఓటర్లు 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తీసుకువెళ్ళి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని వెల్లడించారు. ఈ నెల 7, 8 తేదీల్లో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అధికారులు, సిబ్బందికి కనీస వసతులు, భోజనం ఇతర సదుపాయాలు కల్పించాలని మున్సిపల్ అధికారులను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీనివాసాచారి, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## అక్రమ నగదు,మద్యం రవాణాను సమర్థవంతంగా అరికట్టాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో వెంకటాపూర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను పట్టణ ఇన్స్పెక్టర్ తో కలసి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే గురువారం రోజున తనిఖీ చేసి వాహన తనిఖీల రిజిస్టర్లు పరిశీలించారు. చెస్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలను నమోదు చేయాలన్నారు.పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా జరిగే నగదు,మద్యం వంటి అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు.మున్సిపల్ కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై 06 కేసులు నమోదు చేయడం జరిగిందని,తనిఖీల్లో 26,70,000/ రూపాయల నగదు సీజ్ చేయడం జరిగిందని,10 కేసులలో 85.695 లీటర్ల మద్యం సీజ్ చేయడం జరిగిందన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ మొత్తం సజావుగా జరిగేలా 80 కేసులలో 127 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ గారు వెల్లడించారు. ఈకార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ, ఎస్.ఐ శ్రీకాంత్,సిబ్బంది ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: ఈ నెల 11 వ తేదీన మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పలు కేంద్రాలను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ గురువారం పరిశీలించారు. దివ్యాంగులకు ర్యాంప్, పోలింగ్ అధికారులు, సిబ్బందికి తాగునీరు, టాయిలెట్స్ అన్ని వసతులు కల్పించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. టైమ్ టేబుల్ ప్రకారం చదవాలి పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు టైమ్ టేబుల్ ప్రకారం చదవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. కుసుమ రామయ్య హై స్కూల్ లో పదో తరగతి విద్యార్థులకు తరగతులు కొనసాగుతుండగా, ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. మొత్తం ఎందరు విద్యార్థులు చదువుతున్నారు? ఈ రోజు తరగతికి ఎందరు హాజరయ్యారో ఆరా తీశారు. విద్యార్థులు అందరూ తరగతికి వచ్చేలా ఉపాధ్యాయులు చూసుకో వాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలని సూచించారు. జీవశాస్త్రం టీచర్ బోధిస్తుండగా.. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు.అనంతరం విద్యార్థులతో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని స్పష్టం చేశారు. అన్ని పరీక్షలకు సంబంధించిన టైమ్ టేబుల్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## కూలీలు ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకోవాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఉపాధి హామీ పథకం పేదలకు చేదోడు వాదోడుగా పని చేస్తుందని సర్పంచ్ జుట్టు శేఖర్ పేర్కొన్నారు.మండలములోని వల్లికుంటపల్లె లోజరుగుతున్న పనులను గురువారం పరిశీలించారు.పనుల కొలతల్లో ఎటువంటి తప్పులు జరగకుండా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు సర్పంచ్ సూచించారు.ఈ కార్యక్రమంలో టెక్నీకల్ అసిస్టెంట్ పుష్పలత,ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

## వంతడుపులలోపశు వైద్య శిబిరం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని వంతడుపులలో డి ఎల్ డి ఏ ఆధ్వర్యంలోపాడి పశువులకు గురువారం గర్భకోశ వ్యాధి నివారణ క్యాంపు నిర్వహించారు.స్థానిక సర్పంచ్ లావణ్య హాజరై మాట్లాడుతూ పాడి పశువుల వల్ల నిత్య ఆదాయం ఉంటుందని, రైతులు మక్కువ చూపాలని కోరారు.సుమారు 80 పశువులకు చికిత్స అందించారు.ఉచితంగా మందుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ గంగాచారి,డైరీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,పశు వైద్యాధికారిణి ఇందిర,సూపర్ వైజర్ రాములు,గోపాలమిత్ర రంజాన్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి గ్రామస్తుల ఆర్థిక సాయం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని రహీం ఖాన్ పేటకు చెందిన కుడుముల పరుశురాం ఇటీవల మరణించగా కుటుంబ సభ్యులకు గ్రామస్తులు అండగా నిలిచారు.సహాయం చేయాలనే ఉద్దేశంతో వాట్సాప్ మెసేజ్కు స్పందించిన గ్రామ ప్రజలందరూ స్పందించి 28 వేల 500 ల రూపాయల నగదును జమ చేసి కుటుంబ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలోగ్రామ కార్యదర్శి సంధ్య,కముటం రాములు,గడ్డమీది శ్రీనివాస్,కూన రవి, కుశాల అంజయ్య, నాగుల సాయి,పెద్ది మారుతి,దొంతి అశోక్, దొంతి రవీందర్,కంకటి ప్రభాకర్,దామ అంజయ్య,కొమ్ము కనకయ్య,రాగుల నరేష్,గాజె కనకయ్య, దొంతి శంకర్,దొంతి స్వామి,కట్ల లచ్చయ,సంగెం ఉషయ్య,దొంతి కిరణ్ ఉన్నారు.

## రైతు బంధు పేరుతో మరోసారి మోసం చేస్తున్న ముఖ్యమంత్రి

"సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవామ్మున్సిపల్

ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుబంధు వేస్తానని చెబుతున్నారు, కానీ ఇప్పటికే ఎన్ని పంట కాలాలు గడిచాయి? ఎన్నిసార్లు రైతుబంధు వేసిండో చెప్పాలని బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎం ఎల్ ఏ కల్వకుంట్ల తారకరామారావు డిమాండ్ చేశారు.సిరిసిల్లలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేటీఆర్, .కేసీఆర్ ఏర్పాటు చేసిన చిన్న జిల్లాలను తీసివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని కేటీఆర్ ఆరోపించారు. ఈ ఎన్నికల్లో జిల్లా కేంద్రాలను రద్దు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ మాటలు చూసి ఓటు వేయాలన్నారు. జిల్లాలు ఎత్తివేస్తామని చెప్పిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అది మంచా, చెడ్డా అన్న విషయాన్ని గుర్తించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ మున్సిపల్ ఎన్నికల పోటీ, గత 10 సంవత్సరాల పాటు ప్రజలకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఇచ్చిన పార్టీకి మరియు రెండు ఏళ్ళలో ఉన్న సంక్షేమ పథకాలను ఎత్తివేసిన కాంగ్రెస్ పార్టీకి మధ్య అని కేటీఆర్ తెలిపారు. మరోసారి కేసీఆర్ ని ముఖ్యమంత్రిని చేస్తేనే తగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తిరిగి ప్రారంభమవుతాయని, ఆ దిశగా ఈ మున్సిపల్ ఎన్నికలతోనే కేసీఆర్ ని ముఖ్యమంత్రిని చేసుకునే కార్యక్రమం ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీని గనుక ఈ మున్సిపల్ ఎన్నికల్లో నిలదీయకుంటే, ఇచ్చిన హామీల మోసం పైన ప్రశ్నించకుంటే, మరో మూడు సంవత్సరాల దాకా శాసనసభ ఎన్నికల వరకు ప్రజలకి ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే అధికారం, అవకాశం రాదన్నారు.ఇప్పుడు గనుక రాష్ట్ర ప్రభుత్వానికి ఒక హెచ్చరిక జారీ చేసేలా ఈ ఎన్నికల్లో ఓటు వేయకుండా, సురుకు పెట్టకుంటే కాంగ్రెస్ పార్టీ తన మోసాలను కొనసాగిస్తుందని కేటీఆర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి




అభివృద్ధి అంటూ ప్రజలను మోసం చేస్తున్నారు :ఎమ్మెల్సీ ఎల్ రమణ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎమ్మెల్యే పదవి వెంటనే రాజీనామా చేయాలని అభివృద్ధి అంటూ ప్రజలను మోసం చేయడం ఎంతవరకు సమంజసమని ఎమ్మెల్సీ ఎల రమణ పేర్కొన్నారుజగిత్యాల జిల్లాకేంద్రంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ జగిత్యాల వారి (నివాసం) ఎమ్మెల్సీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ....జగిత్యాల,రాయికల్ మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగరవేస్తామని,స్వార్ధపూరిత రాజకీయాలతో జగిత్యాల కలుషితం అయిందన్నారు..జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎమ్మెల్యే పదవి కి తక్షణమే రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ పార్టీలో ఉన్నావు అంటే సుప్రీం కోర్ట్ కి వెళతామని,మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను చిత్తుచిత్తుగా ఓడిస్తామన్నారు..2029 లో అధికారం బీఆర్ఎస్ దేనని..సీఎం రేవంత్ రెడ్డి బాష మాదిరిగానే వారి నాయకుల బాష ఉందని, స్వార్ధ రాజకీయాల కోసం జీవన్ రెడ్డి,సంజయ్ కుమా ర్ లు ఇష్టం వచ్చినట్టు మాట్లాడు తు న్నా రు . ఎ మ్మె ల్యే సంజయ్ కుమార్ 2014 లో ఓడిపోయినా కేసిఆర్ సంజయ్ కుమార్ ని ఎంతో ప్రోత్సహించారని గుర్తు చేశారు.రాహుల్ గాంధీ సిద్ధాంతలను సైతం కాంగ్రెస్ పార్టీ విస్మరిస్తోందన్నారు.అభివృద్ధి కోసం పార్టీని వీడిన అని చెప్తున్నా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దొంగలుమాటలు,కపట నాటకాలు అడుతున్నారని ఆగ్రహించారు.సంజయ్ కుమార్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని ప్రజా క్షేత్రంలో తెల్చుకుందాం రావాలని సవాల్ విసిరారు ఎమ్మెల్సీ ఎల్ రమణ ..గులాబి సైన్యం చిత్తుచిత్తుగా ఓడిస్తుందని అన్నారు. ఎమ్మెల్సీ ఎల్ రమణ అన్నారు.బి ఆర్ ఎస్ నాయకులు దావ సురేష్,పట్టణ అధ్యక్షులు అయిల్నేని వెంకటేశ్వర్ రావు, అయిల్నేని సాగర్ రావు, బి ఆర్ ఎస్ యువ నాయకులు ఎల్ కార్తికేయ,వొళ్ళెం మల్లేశం,వొళ్ళాల గంగాధర్, పడిగేల గంగారెడ్డి, దయ్యాల మల్లారెడ్డి,వనమాల నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డు మార్పు కోరుతోంది

### -సింహం దూసుకుపోతుంది

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** మాట ఇస్తే తప్పని వ్యక్తిగా, పేదల పక్షపాతిగా పేరున్న కొలిపాక చిరంజీవి సింహం గుర్తు17వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. వార్డులోని ప్రతి గల్లీలో తిరుగుతూ, ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుంటూ వారి భరోసాను గెలుచుకుంటున్నారు. గతంలో సామాజిక కార్యకర్తగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన అనుభవం ఉండటం, నిరంతరం ప్రజల మధ్యే గడపడం ఆయనకు పెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది.వార్డులో రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారంతో పాటు, మహిళలు యువత సంక్షేమానికి పెద్దపీట వేస్తానని ఆయన హామీ ఇస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు కాక ఇబ్బంది పడే పేదవారికి తాను వారధిగా ఉంటానని, వార్డు అభివృద్ధిని కొత్త పుంతలు తొక్కిస్తానని చిరంజీవి పేర్కొంటున్నారు. వార్డును క్లీన్ అండ్ గ్రీన్ గా తీర్చిదిద్దే సంకల్పంతో ఉన్న ఆయనకు ప్రజల నుండి ఆత్మీయ స్వాగతం లభిస్తోంది. ఒక




# రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండాలి

ఒక పార్టీలో ఉంటూ ఇంకో పార్టీలో రాజకీయాలా

కాంగ్రెస్ కార్యకర్తలారా కాళ్లలో కట్టెలు పెట్ట కు

అభివృద్ధి అంటూ మోసాలు చేయవద్దు

మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**ప్రజా ప్రతినిధులు రాజ్యాంగ విలువల కట్టుబడి ఉంటేనే ఇతరులకు ఆదర్శంగా ఉన్నట్లని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడలేనివిధంగా జగిత్యాలలో అంగడి చిట్టి రద్దు చేయించిన ఘనత నాదేనన్నారునిరంతరం త్రాగు నీరు సరఫరా ఒక జగిత్యాల మున్సిపల్ లో మాత్రమే జరిగిందన్నారుఎమ్మెల్యే బీ ఆర్ ఎస్ పార్టీ అని స్పష్టం చేశారు అందరి గమనించాలి అన్నారు.ఇప్పటికైన ఏ పార్టీ లో ఉన్నారో తెలుసుకున్నారు సంతోషం గా ఉన్నది అన్నారుచట్ట సభలకు ఎన్నికైన వారు ఎవరైనా రాజ్యంగ విలువలకు కట్టుబడి ఉండాలి అన్నారు మీ సంసారం చక్కబెట్టుకోకుండా.. మా సంసారంలో ఎందుకు చిచ్చు పెడుతున్నావు చెప్పాలి అన్నారుఅభివృద్ధి అంటే పక్కింటికి కన్నం వేయడమా చెప్పాలి అన్నారు20 నెలల్లో జగిత్యాల శాసన సభ నియోజక వర్గ అభివృద్ధికి చేసింది ఏమిటి చెప్పాలి అన్నారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ విధాన పరమైన నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారుప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించడంతో జగిత్యాలలో ఏర్పాటు చేస్తున్నారు అభినందనీయమన్నారుప్రతి జిల్లా లో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని కేసీఆర్ నిర్ణయించి ప్రతి జిల్లా కో మెడికల్ కళాశాల ఏర్పాటు చేశారు అన్నారు మధుయాష్కీ క్రిటికల్ కేర్ ఆస్పత్రి ఏర్పాటు చేయడం..ఇవన్నీ విధానపరమైన అభివృద్ధి మాత్రమే అన్నారుజగిత్యాలలో బ్లడ్ బ్యాంక్ లేకపోవడంతో రోటరీ క్లబ్ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని నిధుల సేకరణ కోసం సామాజిక కార్యక్రమం నిర్వహించాము అన్నారు.శాసన మండలి సభ్యుడిగా గవర్నర్ అధ్యక్షుడిగా ఉన్న రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయించిన..నేడు వందలాదిమంది నిరుపేదల పై భారం తగ్గించింది.. జగిత్యాల బ్లడ్ బ్యాంక్ లో సేవలు అందిస్తున్న మన్నారు.గత ప్రభుత్వం తెలంగాణ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మంజూరు చేసిన నిధులు ఖర్చు కాకుంటే, తిరిగి అవే నిధులు తాను తీసుకు వచ్చినట్లు చెప్పుకుంటున్నారు. అందరికీ తెలిసిందే అన్నారుగౌరీ శంకర్ ఇన్ఫ్రా కంపెనీ మొదటి కాల్ లో 3 శాతం అధికంగా కాంట్రాక్ట్ దక్కించుకున్నారు. 14 శాతం ఎస్టిమేషన్ లో కలుపుతారు. 17 శాతం నేరుగా లాభం పొందుతున్నారు.. దాని వెనక ఇంకా ఎంత లాభం ఉందో అందరికి తెలుసు అన్నారుఇదేనా మీరు సాధించిన అభివృద్ధి ప్రజలను గమనిస్తున్నారు అన్నారుపక్కింటి కీ కన్నం వేయటం.. బిల్లుల కోసం తాపత్రయం..ఇదేనా మీ అభివృద్ధి చెప్పాలి అన్నారుకాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పోరాట ఫలితంగా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తె.. ఆ ఫలాలు కార్యకర్తలు పొందాలి అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమ్మ ఆదర్శ పాఠశాల 10 కోట్లు, స్పెషల్ డెవలప్మెంట్ 10 కోట్లు, ఉపాధి హామీ నిధులు 10 కోట్లు మూడు నెలల్లో ముప్పై కోట్లు ఖర్చు చేసినం అన్నారు బీసీ మహిళలకు కేటాయించిన ఛైర్పర్సన్ కు కేటాయించిన సీటు చట్టంలోని లొసుగులు ఆసరగా చేసుకొని, హక్కులు కాజేశారు అన్నారు చట్టంలోని లొసుగులు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి బలహీన వర్గాలకు కేటాయించిన సీటు వారికే దక్కేలా కృషి చేసిన.ఊరూరా త్రాగు నీటి బావులు తవ్వించిఅప్పటి ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి తో 25 కోట్లు కేటాయింపజేసి, జగిత్యాల ప్రజల దాహార్తి తీర్చేలా ఫిల్టర్ బెడ్ నిర్మాణం తోపాటు ఇంటింటికి నల్ల కనెక్షన్ అందజేయడంతో నేటికి నిరంతరం నీరు సరఫరా జరుగుతోంది అన్నారుగత మున్సిపాలిటీ లో 16 మంది కమిషనర్లు బదిలీ, అవినీతి ఆరోపణలతో, అప్రతిష్ట పలు కావడం మీ పాలనకు నిదర్శనం అన్నారు.20 నెలలుగా యావర్ రోడ్డు ఎందుకు విస్తరణ చేయలేకపోయారు..చెప్పాలి ఉన్నారు.జగిత్యాల బై పాస్ రోడ్డు మరమతు కోసం 14 కోట్ల అంచనా కోసం ప్రతిపాదనలు తయారు చేశామన్నారుఇకనైనా పక్కింటికి కన్నం వేసే బుద్ధి మానుకోవాలి పేర్కొన్నారు ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కొత్త మోహన్ దుర్గయ్య బండ శంకర్ పుప్పాల అశోక్ రాధా కిషన్ రావు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి ్మ దేవేందర్ రెడ్డి స్వామి రెడ్డి రఘువీర్ గౌడ్ చాంద్ పాషా తదితరు పాల్గొన్నారు

## కోర్టుకు,బార్ అసోసియేషన్‌కు మౌలిక వసతులు కల్పనకు కృషి

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల జిల్లా బార్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు జగిత్యాల జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులను కలిసి,కోర్టు ను సందర్శించి బార్ అసోసియేషన్ వారి వినతి మేరకు కోర్టు కు మరియు బార్ అసోసియేషన్ వారికి అవసరమైన మోలిక సదుపాయాలు కల్పనకు నిధులు మంజూరు చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.అన్నారుబార్ అసోసియేషన్ అధ్యక్షులు రాచకొండ శ్రీరాములు ప్రధాన కార్యదర్శి అందే మారుతి సీనియర్ న్యాయవాది జనార్దన్ రెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్ కొలుగురి దామోదర్ రావు న్యాయవాదులు బండ భాస్కర్ రెడ్డి శ్రీపాల్ రెడ్డి మహేందర్ సురేందర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

40వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



స్థానికంగా ఉంటూ ప్రతి నిత్యం ప్రజల్లో ఉంటా.. జగిత్యాల పట్టణ 40వ వార్డు తన కుటుంబంగా భావిస్తాను. ఎవరికి ఏ ఆపద వచ్చినా తక్షణమే స్పదింస్తా.. మరోమారు ఆశీర్వదించండి. వార్డు ను ఆదర్శంగా అభివృద్ధి చేస్తానని జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ 40వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పేర్కొన్నారు.గురువారం 40వ వార్డులో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు తనదైన శైలిలో ప్రజల్లోకి తెలియజేయడంతో ఆమెకు మద్దతు పలకడం విశేష ఆదరణ లభిస్తోంది. వార్డులో రోడ్డు డ్రైనేజీ ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇంకతంలో చేరిన ఉన్నప్పుడు వార్డుతో పాటు పటంలోని అనేక వార్డులలో మంచినీటి సమస్య డ్రైనేజీ సమస్య విద్యుత్ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించడం జరిగిందని పేర్కొన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందజేసి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్నామని పేర్కొన్నారు.ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుపై ఓటు వేయాలని వార్డు ప్రజలను అభ్యర్థించారు. ఈ ర్యాలీలో వార్డులోని యువకులు మహిళలు కార్యకర్తలు వార్డు పెద్దమనుషులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపితోనే దేశాభివృద్ధి

పట్టణ అభివృద్ధి కృషి చేస్తాం

బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించండి

రాజస్థాన్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ జనరల్ సెక్రెటరీ జగ్వీర్ చబ్బ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

దేశంలో రాష్ట్రంలో మున్సిపాలిటీలు అభివృద్ధి చెందుతున్నాయి అంటే బిజెపి తోనే అక్కడ సాధ్యమవుతుందని, ఇక్కడ కూడా బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని రాజస్థాన్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ జనరల్ సెక్రెటరీ జగ్వీర్ చబ్బ పేర్కొన్నారుమున్సిపల్ ఎన్నికలలో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని జగిత్యాల మున్సిపల్ 06వ వార్డు అభ్యర్థి కొలగాని లావణ్య ,07వ వార్డ్ అభ్యర్థి కారుపాక శ్రీనివాస్,08వ వార్డ్ అభ్యర్థి మామిడాల కవిత కి మద్దతుగా గురువారం ఇంటింటి ప్రచారంలో కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వైద్యురాలు బోగ శ్రావణి వారితో పాటు రాజస్థాన్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ జనరల్ సెక్రెటరీ జగ్వీర్ చబ్బ పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత తో కలసి పాల్గొన్న బిజెపి నాయకులు కొండా లక్ష్మణ్ ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశం రాష్ట్రం పట్టణాలు అభివృద్ధి చెందాలంటే బిజెపికి ఓటు వేయాలని పేర్కొన్నారు కేంద్రం నుండి అనేక నిధులు పట్టణాలు మున్సిపాలిటీల అభివృద్ధికి ఎంతగానో వస్తున్నాయి వాటిని సద్వినియోగం చేసుకొని పట్టణాలు అభివృద్ధి చేయడం మనందరి బాధ్యత అన్నారు.బిజెపి గెలుపొందిన రాష్ట్రాలలో మున్సిపల్ ప్రాంతాలలో ఎంతగానో అభివృద్ధి చెందుతుందని ప్రతి ఒక్కరు బిజెపి అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేదరి అశోక్, జిల్లా కార్యదర్శి పాత రమేష్, కొలగని లచ్చన్న, కౌడు వెంకటి మరియు స్థానిక వార్డ్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఇనుముల విజేత గెలుపు కోసం వార్డు ప్రజలు స్వచ్ఛందంగా ప్రచారం
## 7వ వార్డు లో స్వతంత్ర అభ్యర్థి విజయం ఖాయం

*మంథని ప్రభాతవార్త ;*

మంథని మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇనుముల విజేత సత్యనారాయణ గెలుపు కోసం వార్డు ప్రజలు స్వచ్ఛందంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకుండా అవమానం పరిచిందని వార్డు ప్రజల మద్దతు సానుభూతి గణనీయంగా పెరిగింది. స్వతంత్ర అభ్యర్థిగా ఏసి గుర్తు పైన పోటీ చేస్తున్న ఇనుముల విజేత సత్యనారాయణ కు వార్డు పరిధిలోని విశ్వబ్రాహ్మణ వీధి, భగత్ నగర్ , దొంతుల వాడ, దిల్ కుషినగర్ ,రజక వాడ, నాయి బ్రాహ్మణ వీధి, మహాలక్షి ్మ దేవాలయం వీధి, ఉస్మాన్పుర వీధి తో పాటు వార్డ్ పరిధిలోని అన్ని ప్రాంతాల ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పటికే వార్డు పరిధిలో ప్రతి ఇంటికి ఇనుముల విజేత సత్యనారాయణ వెళ్లి తమ ప్రచారాన్ని నిర్వహించటంతో పాటు కాంగ్రెస్ పార్టీ తనకు చేసిన అన్యాయాన్ని వివరిస్తున్నారు. ఏడవ వార్డు లో ఇతర పార్టీల కన్నా ప్రచారంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇనుముల విజేత సత్యనారాయణ ముందున్నారు. వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ గత పది సంవత్సరాల నుండి వార్డు లోని ప్రజలకు భరోసాగా నిలిచిన ఇనుముల సత్యనారాయణకు ఈ ఎన్నికల సమయంలో మేము భరోసాగా ఉండి గెలిపించు కుంటామని ముందుండడం తో ఈ వార్డులో స్వతంత్ర అభ్యర్థి ఇనుముల విజేత సత్యనారాయణ గెలుపు నామ మాత్రమేనని ఈ వార్డు ప్రజలు బహిరంగంగా చెబుతున్నారు. కాగా గురువారం 7వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా ప్రచారం నిర్వహించిన ఇనుముల విజేత సత్యనారాయణ కు వార్డు లోని ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థి ఇనుముల విజేత సత్యనారాయణ మాట్లాడుతూ ఏడవ వార్డు ప్రజలకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వారికి ఏ సమస్య వచ్చినా దగ్గరుండి పరిష్కారం చేస్తానని తనకు కష్ట కాలంలో అండగా ఉండాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఇనుముల విజేత సత్యనారాయణను ఆప్యాయత తో ఆదరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకుండా అవమానపరిచిన ఇనుముల విజేత సత్యనారాయణ ను తాము దగ్గరుండి గెలిపించు కుంటామనిఎవరు ఎన్ని ప్రలోభాలు పెట్టిన భయపడేది లేదని వార్డు ప్రజలు బహిరంగంగా అంటున్నారు. దీనితో ఏడవ వార్డులో స్వతంత్ర అభ్యర్థి గెలుపు ఖాయంగా భావిస్తున్నారు.



# కరీంనగర్ వార్త

## కాంగ్రెస్ అభ్యర్థికి అండగా నిలుస్తున్న 5వ వార్డు ప్రజలు
### మంత్రి అండతో వార్డు అభివృద్ధి చేస్తా 5వ వార్డు అభ్యర్థి ముస్కుల సహేందర్ రెడ్డి

*మంథని ప్రభాతవార్త ;*

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 5 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న న్యాయవాది విద్యావేత్త ముస్కుల సహేందర్ రెడ్డికి వార్డు పరిధిలోని కూచ్ రాజ్ పల్లి, శ్రీరాంనగర్ , గొల్లగూడెం నుండి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తున్నారు. గురువారం వార్డు పరిధిలోని ప్రాంతాల్లో కాంగ్రెస్ అభ్యర్థి ముస్కుల సహేందర్ రెడ్డి తన ప్రచారాన్ని నిర్వహించారు. వార్డు



పరిధిలోని మహిళలు, ఓటర్లు స్వచ్ఛందంగా తరలివచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సహేందర్ రెడ్డి కోసం ప్రచారం నిర్వహించడం విశేషం. రైతు కుటుంబం నుండి వచ్చిన సహేందర్ రెడ్డికి వార్డు పరిధిలోని రైతులు కాంగ్రెస్ పార్టీ కోసం సహేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారంలో భాగస్వాములు అవుతున్నారు. అదేవిధంగా సహేందర్ రెడ్డి సోదరుడు కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి 5వ వార్డు పరిధిలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికి చేతనైన సహాయం చేస్తున్నారు. ఇలాంటి కుటుంబం నుండి ఐదవ వార్డ్ లో కాంగ్రెస్ అభ్యర్థిగా మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో పోటీ చేస్తున్న సహేందర్ రెడ్డి విజయం కేవలం నామ మాత్రమే అని వార్డు ప్రజలు అంటున్నారు. ప్రత్యర్థి అభ్యర్థుల కన్నా ప్రచారంలో ముందున్న కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ఈ ప్రాంత ప్రజలు, మహిళలు, రైతులు స్వచ్ఛందంగా ప్రచారం చేయడం విశేషం. చదువుకున్న వ్యక్తిగా, న్యాయవాదిగా ఉండటమే కాకుండా మంత్రి శ్రీధర్ బాబుకు అత్యంత సన్నిహితులుగా ఉన్న సహేందర్ రెడ్డిని గెలిపించు కుంటే తమ ప్రాంతం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని వార్డు ప్రజలు భావిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు అండ దండలతో 5 వార్డు లోని అన్ని ప్రాంతాలను అభివృద్ధిలో ముందుంచే విధంగా తాను పనిచేస్తానని తనను ఆదరించాలని ఆయన కోరారు. ఆయన వెంట మాజీ కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్, అంబటి సత్యనారాయణ మాదేశి పద్మ , మోహన్ యాదవ్, జానీ ,నాగవెల్లి మహేష్, ఉప్పులపాటి జానీ ,కామని రమేష్, అంబటి సాయి కిరణ్, మిట్టపల్లి కిషోర్, దూడపాక రాజశేఖర్, మంథని సమ్మయ్య, గోరంట్ల సుధాకర్ పెరుకల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ అభ్యర్థి ఓడ్నాల శ్రీనివాస్
## 11వ వార్డు లో కాంగ్రెస్ అభ్యర్థి హవా

*మంథని ప్రభాతవార్త ;*

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మంథని పట్టణంలోని 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఓడ్నాల శ్రీనివాస్ ప్రత్యర్థి అభ్యర్థుల కన్నా ప్రచారములో ముందున్నారు. 11వార్డు ప్రధానంగా వ్యాపార కూడలి కావడంతో ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ ను గెలిపించుకుంటేనే ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తుందని ఈ ప్రాంత ప్రజలు నమ్ముతున్నారు. అన్ని వర్గాల వారు శ్రీనివాస్ వెంట ప్రచారంలో మేము సైతం అంటూ ముందుకు సాగుతున్నారు. వార్డు పరిధిలోని అన్ని వర్గాల వారితో కుటుంబ సభ్యుడిగా ఉంటున్న శ్రీనివాస్ గెలుపు కోసం ఎవరికి వారే స్వచ్ఛందంగా ప్రచారాన్ని నిర్వహించటం విశేషం. మంథని మాజీ సర్పంచ్ గా అనేక అభివృద్ధి పనులు చేపట్టిన శ్రీనివాస్ నేడు 11వ వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయడంతో గెలుపు మరింత సులభంగా మారింది. దీనిలో భాగంగా గురువారం 11వ వార్డు పరిధిలోని గాంధీ చౌక్ , మార్కెట్ ఏరియా, సత్యసాయి నగర్ తో పాటు వార్డు పరిధిలోని పలు వీధుల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ప్రత్యర్థి అభ్యర్థుల కన్నా ప్రచారంలో ముందున్న ఒడ్నల శ్రీనివాస్ గెలుపు ఇక్కడ సునాయాసంగా మారింది. ఈ సందర్భంగా ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో 11వ వార్డును అత్యంత సుందరంగా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తానని వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి తనను గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే నే తమ వార్డు అభివృద్ధి చెందుతుందని వార్డు ప్రజలు భావిస్తున్నారు. ప్రచారంలో అందరికన్నా ముందున్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ గెలుపు 11వ వార్డులో నామమాత్రంగానే ఉంటుందని వార్డు ప్రజలు భావిస్తున్నారు.



# ఎమ్మెల్యే విజ్జన్న ఆధ్వర్యంలో 10వ వార్డు అభివృద్ధి
## ప్రచారంలో దూసుకుపోతున్న అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్

*(సుల్తానాబాద్) కాల్వ శ్రీరాంపూర్*

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ 10 వ వార్డు అభ్యర్థురాలు అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ గాంధీనగర్ ప్రజల ఆశీస్సులతో ప్రచారంలో జోరుగా దూసుకుపోతున్నారు. గత కొన్ని ఏళ్లుగా గాంధీనగర్ అభివృద్ధికి నోచుకోలేదని ప్రతి గడపగడపకు తిరుగుతున్న క్రమంలో వార్డు ప్రజలు గాంధీనగర్ వార్డు కొన్నేళ్లుగా అభివృద్ధి జరగడంలేదని అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ దృష్టికి తీసుక వస్తున్నారు. గాంధీనగర్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అందరి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ ఏ ఆపద వచ్చిన నేను ఉన్నానంటూ ఎంతోమందికి సేవలు అందించిన అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ కు గాంధీనగర్ ప్రజలు స్వాగతం పలుకుతూ పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారు. గతంలో సర్పంచ్ గా ఉన్నప్పుడు గ్రామంలో, కాలనీలలో పుష్పలత అన్నయ్య గౌడ్ చేసిన పనులే తప్ప ఎవరు ఏమి చేయలేదని వార్డు ప్రజలు చెప్తున్నారు. అసత్య ప్రచారాలతో గాంధీనగర్ ప్రజలకు చెప్పిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఎమ్మెల్యే విజ్జన్న ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని అన్నారు. ఎమ్మెల్యే విజ్జన్న ఆధ్వర్యంలో కోట్లాది రూపాయలతో సుల్తానాబాద్ లో ఎంతో వేగంగా పనులు జరుగుతున్నాయని అభివృద్ధి చేస్తున్నారని ఆన్నారు. ఇప్పటికే 63 లక్షలతో గాంధీనగర్ లో సి సి రోడ్లు, నూతన డ్రైనేజీ లకు శంకుస్థాపన లు చేయగ పనులు నడుస్తున్నాయి. గాంధినగర్ ప్రజలు అందరూ ఏకతాటి తో అభివృద్ధి చేసే నాయకులకు ఓట్లు వేస్తామని, కాంగ్రెస్ అభ్యర్థురాలు అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓట్లు వేస్తామని పేర్కొంటున్నారు.



# అందరికీ న్యాయం చేస్తాం
## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

*కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:*

వివిధ డివిజన్లలో పార్టీ టికెట్ ఆశించి టికెట్ రాక పోవడంతో రెబల్స్ గా పోటీలో ఉన్న అభ్యర్థులు నామినేషన్ వేసి ఉపసంహరించుకున్న నాయకులకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష ్యంగా పని చేయాలని అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ లో మంత్రి శ్రీధర్ బాబు ను కలిసారు. ఈ సందర్భంగా ఆయన అందరికీ అవకాశం కల్పించి అందరికీ న్యాయం చేస్తామని పార్టీ నిర్ణయానికి కట్టుబడి వ ని చే య ా ల న్నా ర ు . వి వి ధ డివిజన్లలో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని, పార్టీ అందరికీ న్యాయం చేస్తుందని శ్రీధర్ బాబు సూచించారు. ఈ సమావేశంలో ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, డివిజన్ల నాయకులు,



# కాంగ్రెస్, బిజెపి మాటలను నమ్మితే మోసపోయి గోసపడతారు

## -- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్ధానాలు ఏ ఒక్కటి కూడా ఇప్పటి వరకు నేరవేర్చలేదని, ఆరు గ్యారంటీలు అమలు చేస్తారని అరచేతిలో వైకుంఠం చూపించిన సిఎం రేవంత్ రెడ్డి నిధులు లేవంటూ మోఖం చాటేశారని, రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడికక్కడ నిలిచిపోయిందని కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల వల్ల నిరుద్యోగ యువత మోసపోయిందని, ఇప్పుడు మళ్ళీ ఆ రెండు పార్టీల మాట నమ్మి ఓటు వేస్తే మరోసారి గోసపడతారని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల పై నిప్పులు చెరిగారు. గురువారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ పట్టణంలోని 12,14,24వ వార్డులలో, జమ్మికుంట మున్సిపాలిటీలలోని 6,7,8,21,23 వార్డులో పరిధిలో గురువారం రాత్రి పొద్దుపోయేదాకా సుడిగాలి లాగ పర్యటించారు. జమ్మికుంటలో అశేషంగా తరలివచ్చిన మహిళలు, పురుషులను ఉద్దేశించి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ తీరు పై మాటల తూటాలు కురిపించారు. కాంగ్రెస్ మాటలను నమ్మి మోసపోయిన రాష్ట్ర ప్రజలు రైతాంగం యూరియా కోసం... రైతు బంధు కోసం అష్టకష్టాలు పడుతున్నారని, మహిళలకు రూ. 2500 ల పెన్షన్, వృద్ధులకు, వితంతు మహిళలకు రూ. 4000 పెన్షన్, కళ్యాణ లక్ష్మి తులం బంగారం, నిరుద్యోగ భృతి, అనేక మోసపూరిత వాగ్ధానాలు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుచేయడంలో మోఖం చాటేయడం వల్ల రాష్ట్ర ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అన్నారు. గత రెండు సంవత్సరాలుగా మున్సిపాలిటీలలో నిధులు లేక అభివృద్ధి కుంటు పడిపోయిందని ఎమ్మెల్యే దుయ్యబట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలన కొనసాగిస్తుందని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని నిలదీస్తే తన పై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని, చివరికి నిన్నకాక మొన్న నా సొంత ఊరు జాతరకు వెళ్తే పోలీసులు, నాయకులు అరాచకం సృష్టించి అడ్డుకున్నారని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలోని ప్రజలు కాంగ్రెస్, బిజెపి మాటలను నమ్మి మరోసారి ఓటేస్తే 20 సంవత్సరాల అభివృద్ధి వెనక్కి పోతుందని, బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదిస్తే రానున్న మూడేండ్లలో కేసీఆర్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని, సంక్షేమం కొనసాగుతుందని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల పరిధీలో ఈరోజు మన కంటికి కనిపిస్తున్న రోడ్లు, డ్రైనేజీలు, మిషన్ భగీరథ పథకం అన్ని కేసీఆర్ చేసినవే అని కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనలో చేసిన అభివృద్ధి శూన్యం అని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని రెండు మున్సిపాలీటీలో బిఆర్ఎస్ జెండా ఎగురవేసి తీరుతామని, మీ అందరి ఆశీస్సులు మరోమారు కేసీఆర్ పై ఉంచాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆయన సతీమణి శాలిని రెడ్డిలు చేతులెత్తి ప్రజలకు అభివాదం చేశారు. ఈ ఎన్నికల ప్రచారంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, రాష్ట్ర బిఆర్ఎస్ మహిళా నేత అకినపల్లి శిరీష, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు పొనగంటి సంపత్ కుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వర్ధినేని రవీందర్ రావు, ఎన్నికల ఇంచార్జ్ పన్యాల భూపతిరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కట్కూరి మల్లారెడ్డి, పోల్సాని రామారావు, ఎడవెల్లి కొండల్ రెడ్డి, పొనగంటి విజయలక్ష్మి, మల్లయ్య, ఆర్యన్ కౌశిక్, 8 వార్డులతో పాటు వందలాది మంది ప్రజలు పాల్గొన్నారు.





## అయ్యప్ప ఆలయంలో ఘనంగా ప్రత్యేక పూజలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలంలోని అయ్యప్ప ఆలయంలో నేడు తృతీయ వార్షికోత్సవం సందర్భంగా శతాధిక కలశ పూజ, గణపతి హోమం, ఘటాభిషేకాలు పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి ఇందూర్తి జానకి రామారావు శర్మ, మండలేముల దుర్గా ప్రసాద్ శర్మ, ఎలబాక కృష్ణ శర్మ వేదపండితుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని మౌటం కుమారస్వామి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నేరేళ్ల అశోక్ గౌడ్, భూపతి శివ శంకర్, శింగిరికొండ యుగంధర్, పల్లె నరేందర్ రెడ్డి, రామగిరి శ్రీధర్, మోటం కుమారస్వామి, జడల సాంబయ్య, మాటేటి రాజేశం, జక్కు కృష్ణమూర్తి గౌడ్, నంగునూరి సాగర్ బాబు, కొండ నరేష్, పెండ్యాల చంద్రారెడ్డి, అపరాధి సుధాకర్, ఎండపెల్లి మల్లారెడ్డి, మౌటం శ్రీనివాస్, పల్లపు రవి, వేముల హరికృష్ణ, నిమ్మటూరి శ్రీరామ్ శర్మ, పెండెం



సురేందర్ శర్మ, తుమ్మ మనోజ్, దిడ్డి శ్రవణ్, విలాసాగరం వీర స్వామి గౌడ్, మండల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆలయంలో భక్తుల భక్తి భావం, పూజారుల పవిత్రత, గ్రామ ప్రజల సహకారం వెల్లడైంది. ఆలయంలో జరిగిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజలకు శుభాన్ని, సుఖాన్ని కలిగించాలని భక్తులు కోరుకున్నారు.

## ఈనెల 9 లోగా పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవాలి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ మున్సిపాలిటీకి జరిగే రెండవ సాధారణ ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఈనెల 9వ తేదీలోగా పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకోవాలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ అన్నారు. గురువారం హుజురాబాద్ మున్సిపాలిటి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఇతర అధికారులతో కలిసి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న హుజురాబాద్ మున్సిపాలిటీకి సంబంధించిన 30 వార్డులలో ఓటు హక్కు కలిగి ఉండి, వేరే ప్రాంతములో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ఈనెల ఐదు నుండి తొమ్మిదిలోగా పోస్టల్ బ్యాలెట్ వాడుకోవచ్చని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు కొరకు ప్రభుత్వ ఉద్యోగులు స్వయంగా హాజరై వారి ఎన్నికల గుర్తింపు కార్డు, వేరే ప్రాంతము నందు ఎన్నికల విధులు కేటాయించిన ఉత్తర్వుల ప్రతులను సమర్పించి దరఖాస్తు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఖర్చుల నియంత్రణ పరిశీలకులు ఎండి. జలాలుద్దీన్ అక్బర్, మున్సిపాలిటీ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ నాయిని అశ్వినీ గాంధీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## 8 నుండి నియోజకవర్గ స్థాయి సిఎం కప్ క్రీడలు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

ఈనెల 8,9వ తేదీలలో హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ సిఎం కప్ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని హుజురాబాద్ ఎంపీడీవో తూర్పాటి సునీత, ఎంఈఓ బి. శ్రీనివాస్ లు తెలిపారు. గురువారం హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో వారు క్రీడల నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ హుజురాబాద్ మండలం చెల్పూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఈ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని, ఈ క్రీడల్లో ఇటీవల జరిగిన పోటీల్లో నియోజకవర్గ స్థాయి కోసం ఎంపికైన వారు పాల్గొంటారని అన్నారు. 8న కబడ్డి, ఖోఖో, యోగ, 9 న వాలీబాల్, ఫుట్ బాల్, అథ్లెటిక్స్ నిర్వహిస్తారన్నారు. ఈ సమావేశంలో డిప్యూటి తహశీల్దార్ పి. సాయి కృష్ణ, ఎస్జిఎఫ్ మండల కార్యదర్శి చిరుత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థులు సహకరించాలి

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**

ఎన్నికల్లో పోటి చేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం నియమ, నిబంధనలను అనుసరించి ప్రచారం చేయాలని మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. పురపాలక సంఘం ఎన్నికల నిర్వహణలో భాగంగా కరీంనగర్ రెవెన్యూ గార్డెన్ లో గురువారం పోటి చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఖర్చుల నిర్వహణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్బంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని అతిక్రమించకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా అభ్యర్థులు సహాకరించాలని కోరారు. నగరపాలక సంస్థ పరిదిలోని 66 డివిజన్ల లో మొత్తం 477 పోలింగ్ స్టేషన్స్ ఉన్నాయని, 11వ తేదీన జరిగే పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్ లలో విధ్యుత్ సౌకర్యం, లైటింగ్, ఫర్నిచర్, ర్యాంపులు, మంచి నీటి సౌకర్యం, టెంట్లు తదితర అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతి సౌకర్యాలు కల్పిస్తున్నమని అన్నారు. ఈనెల 10న కరీంనగర్ ఎస్ఆర్ ఆర్ కళాశాలలో పోలింగ్ సామాగ్రి డిస్టిబ్యూషన్, బ్యాలెట్ బాక్స్ బద్రపరిచే స్టాంగ్ రూం, కౌంటింగ్ ప్రక్రియలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్, కౌంటింగ్ ఏజెట్ల పేర్లను అభ్యర్థులు 3 రోజుల మందుగా సంబంధిత ఆర్వోలకు సమర్పించాలన్నారు. ప్రచార ర్యాలీలు, ప్రచార రథాల అనుమతుల కోసం నగరపాలక సంస్థలో కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. కోడ్ సమయంలో పలు చోట్ల కొత్తగా అభివృద్ధి పనులు చేపట్టినట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎవరు మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను ఉల్లంఘించి పనులు ప్రారంభించినా వారిపై చర్యలు ఉంటాయన్నారు. ప్రశాంత వాతావరణంలో నగరపాలక సంస్థ ఎన్నికలు పూర్తయ్యేలా అభ్యర్థులు సహాకరించాలని కోరారు.ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి అభ్యర్థులు కార్యక్రమాలు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎన్నికల అబ్జర్వర్ జితేంధర్ రెడ్డి,ఎక్స్ పెండేచర్ అబ్జర్వర్ మనోహర్, టౌన్ ఏసిపి వెంకటరమణ, సీఐలు తిరుమల్, రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, డిసిపి బషిరొద్దిన్, రిటర్నింగ్ అధికారులు,ఎన్నికల్లో పోటి చేసే అభ్యర్థులు పాల్గొన్నారు.



## రామంచలో మంచి నీటి అధికారుల సందర్శన

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో ఎండాకాలం సమీపిస్తున్న వేళ ముందస్తు నీటి ఎద్దడి లేకుండా చేయటానికి అవసరమైన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఎంపీడీఓ టి విజయకుమార్, ఎంపీవో ఎండీ ఖాజా మొయినుద్దీన్, మిషిన్ భగీరథ ఏఈ, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు సూచించారు. గ్రామం లో మంచి నీటి కొరత లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాని సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిరుపతి రెడ్డి వార్డు సభ్యులు రాచకొండ సంపత్, దాసరి శ్రావణ్, సిద్ధెంకి అనిల్, సతీష్ గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.



# చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి : డీఈవో శారద

### మూలసాల విద్యార్థులకు ఉచిత క్రీడా దుస్తులు, బహుమతుల పంపిణీ



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటాలని జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) జి.శారద సూచించారు. పెద్దపల్లి మండలం మూలసాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కమల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు ఉచితంగా క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. ప్రైవేటుకు ధీటుగా సర్కారు బడుల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, మెరుగైన వసతులు ఉన్నాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాఠశాల ఆంగ్లోపాధ్యాయుడు, కమల ఫౌండేషన్ అధ్యక్షుడు సాదుల వెంకటేశ్వర్లు సొంత ఖర్చులతో విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనానికి నిత్యావసరాలు, వంద శాతం హాజరున్న పిల్లలకు బహుమతులు అందించడంపై ఆమె ప్రశంసలు కురిపించారు. ఏఎంవో డాక్టర్ పి.ఎం. షేక్, ప్రధానోపాధ్యాయులు సర్దార్ అబ్దుల్ హైజావీద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు, తిరుపతి, సదానందం, సంజీవ్, రాజయ్య, జ్యోతి, రమ, రజిత, కొమురయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యం

### గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల తనిఖీ

**యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్



ఎన్నికలు 2026 సమీపిస్తున్న తరుణంలో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 8వ కాలనీలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గురువారం సందర్శించారు. టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్. ప్రసాదరావుతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించిన ఏసిపి, అక్కడ ఉన్న భద్రతా పరిస్థితులను స్వయంగా పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా ఏసిపి మడత రమేష్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించడమే పోలీసు యంత్రాంగం యొక్క ప్రధాన లక్ష్ యమని స్పష్టం చేశారు. సమస్యాత్మక కేంద్రాల వద్ద ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతోపాటు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ముఖ్యంగా ఎన్నికల రోజున లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు వ్యూహరచన చేస్తున్నామని, ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసేలా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ తనిఖీలో పోలింగ్ కేంద్రాల నిర్వహణ, భద్రతా బలగాల మోహరింపు, ఎన్నికల నియమావళి అమలుపై ఇన్స్పెక్టర్ ప్రసాదరావుకు పలు సూచనలు చేశారు.

# మహిళల రక్షణే మా ప్రాధాన్యం.. వేధింపులు ఉంటే ఫిర్యాదు చేయండి

### సీపీ అంబర్ కిషోర్ ఝా

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**



మహిళలు, బాలికల భద్రత కోసం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో షీ టీమ్స్ నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నాయని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, జనవరి నెలలో షీ టీమ్స్ సాధించిన ప్రగతిని వివరించారు. ఈ ఒక్క నెలలోనే మొత్తం 56 ఫిర్యాదులు అందగా, అందులో 43 మందిని రద్దీ ప్రదేశాల్లో వేధింపులకు పాల్పడుతుండగా షీ టీమ్స్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నాయని పేర్కొన్నారు. పట్టుబడిన వారిపై పెటీ కేసులు నమోదు చేయడంతో పాటు, వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి హెచ్చరించినట్లు సీపీ తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్లలో షీ టీమ్స్ విస్తృతంగా పర్యవేక్షి స్తున్నాయని, బాధితులు ఎవరైనా 6303923700 వాట్సాప్ నంబర్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. గత నెలలో 224 హాట్‌స్పాట్ ప్రాంతాలను తనిఖీ చేయడమే కాకుండా, 49 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహిళల్లో ధైర్యాన్ని నింపినట్లు వెల్లడించారు. మహిళల భద్రత కోసం రూపొందించిన టీ సేఫ్ యాప్‌ను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సీపీ సూచించారు.

# జెసిబి,ట్రాక్టర్,డ్రైవర్స్ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండలం పొత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో జెసిబి, ట్రాక్టర్, డ్రైవర్స్ కు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన జెసిబి, ట్రాక్టర్, డ్రైవర్స్ కు ట్రాఫిక్ నియమ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తూ ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని వాటిని తగ్గించడంలో వాహనదారుల పాత్ర కీలకమన్నారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, ఓవర్‌లోడింగ్ చేయరాదని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని చెప్పారు. అలాగే వేగ నియంత్రణ, సిగ్నల్ నియమాల పాటింపు వంటి అంశాలపై విపులంగా వివరించారు. చిన్నపాటి నిరక్ష ్యమ్మే పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని హెచ్చరించారు రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకుంటే ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చన్నారు. పొలాలకు నాట్లు వేసే సమయంలో కేజీ వీల్స్ కాకుండా రోటవేటర్ వాడాలని కేజీ వీల్స్ వాడడం వలన రహదారులు చెడిపోతాయని తెలుపుతూ వారికి పూర్తి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, జెసిబి, ట్రాక్టర్, డ్రైవర్స్ పాల్గొన్నారు.

## అంకంపల్లి, ఆశనపల్లి గ్రామాల్లో మెగా పశువైద్య శిబిరాలు

**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త:** కాల్వశ్రీరాంపూర్ మండలంలోని అంకంపల్లి, ఆశనపల్లి గ్రామాల్లో గురువారం మెగా పశు వైద్య శిబిరాలను నిర్వహించారు. అంకంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని హైదరాబాద్‌కు చెందిన న్యూట్రిషన్ ప్రొఫెసర్ డాక్టర్ నళిని, గ్రామ సర్పంచ్ కొత్తూరి లక్ష్మి మొండయ్య ప్రారంభించారు. అదేవిధంగా ఆశనపల్లి గ్రామంలో నిర్వహించిన శిబిరాన్ని గైనకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ రాజశ్రీ, డాక్టర్ అలెగ్జాండర్, గ్రామ సర్పంచ్ గాజుల మోహన్



ప్రారంభించి పశువుల ఆరోగ్యంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ స్వాతి, డాక్టర్ విష్ణుతో పాటు సుమారు 30 మంది పశువైద్య విద్యార్థులు, స్థానిక పశువైద్యులు డాక్టర్ జి.సురేష్, డాక్టర్ జి.సునీత గౌడ్, జె.వి.ఓలు అశోక్, పాషా, గోపాలమిత్ర సురేష్, వంశీ, సారయ్య, రవీందర్ తదితరులు ఈ శిబిరంలో పాల్గొని సేవలందించారు. ఈ వైద్య శిబిరాల ద్వారా మొత్తం 123 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు, 106 దూడలకు నట్టల నివారణ మందుల పంపిణీ, మూడు పశువులకు అత్యవసర శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించారు.




# మదర్ థెరిస్సా కళాశాలలో రెనాల్ట్ నిస్సాన్ ప్లేస్‌మెంట్ డ్రైవ్28 మంది విద్యార్థుల ఎంపిక

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**




పెద్దపల్లి మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో రెనాల్ట్ నిస్సాన్ కంపెనీ వారిచే నిర్వహించిన ఆన్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ విజయవంతమైంది. ఈ డ్రైవ్‌లో ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ చివరి సంవత్సరం చదువుతున్న 50 మంది విద్యార్థులు పాల్గొనగా, రాత పరీక్ష, ఫిజికల్ ఎగ్జామినేషన్, గ్రూప్ డిస్కషన్, టెక్నికల్ ఇంటర్వ్యూల ద్వారా ప్రతిభ కనబరిచిన 28 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఏడవల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో 100 శాతం ప్లేస్‌మెంట్ లక్ష్యంగా కృషి చేస్తున్నామని తెలపగా, డైరెక్టర్ ఏ. నవత గారు విద్యార్థులు నైపుణ్యంతో ఉద్యోగ సాధనలో ముందుండాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ డాక్టర్ టి. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు మొదటి సంవత్సరం నుంచే శిక్షణ ఇవ్వడం వల్ల చివరి ఏడాదిలో ఉద్యోగం సాధించడం సులభతరమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ పి. పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కె. వెంకటేశ్వర్లు, ఆర్షియ, రమ్య, చంద్రకళ తదితరులు పాల్గొని ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలి

### ఖని బార్ అసోసియేషన్ పిలుపుతో విధుల బహిష్కరణ

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

రంగారెడ్డి జిల్లా చేవెళ్లకు చెందిన స్వప్న అనే న్యాయవాది దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తూ ఖని బార్ అసోసియేషన్ పిలుపు మేరకు గురువారం న్యాయవాదులు విధుల బహిష్కరణకు దిగారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రోజురోజుకు న్యాయవాదులపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయవాదుల భద్రతకు ముప్పు ఏర్పడుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్, ప్రధాన కార్యదర్శి ఎస్. సంజయ్ కుమార్‌తో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. న్యాయవాదుల విధుల బహిష్కరణ కారణంగా గోదావరిఖనిలోని అదనపు జిల్లా న్యాయస్థానం, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, మూడు మున్సిఫ్ కోర్టులలో న్యాయ కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి. న్యాయవాదులపై జరుగుతున్న దాడులకు అడ్డుకట్ట వేయాలంటే ప్రత్యేక రక్షణ చట్టం అవసరమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# పెద్దాపూర్ లో ఘనంగా పోచమ్మ బోనాలు

**జూలపల్లి, ప్రభాతవార్త:**

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో గురువారం యాదవ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అఖిల భారత యాదవ మహాసభ ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జె కె శేఖర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తొగరు శ్రీనివాస్, ఉప సర్పంచ్ జె కె యాదవ్, అమ్ముల మల్లయ్య, సందనవేణి రవి, భూమయ్య, దాడి రాజయ్య, దాడి నాగరాజు, దాడి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# నూకపల్లి మోడల్ స్కూల్ విద్యార్థుల పట్ల ఆర్టీసీ నిర్లక్ష్యం

**రద్దయిన మూడు బస్సులు**
**ఒకే బస్సుతో విద్యార్థుల కుస్తీ**
**బస్సు సరిపోక పాఠాలకు**
**దూరమైన విద్యార్థులు**
**విద్యార్థుల చదువులపై**
**చెలగాటమా?**
**ఆగ్రహిస్తున్న విద్యార్థుల**
**తల్లిదండ్రులు**
**ఎమ్మెల్యే మేడిపల్లి చొరవ**
**తీసుకోవాలంటున్న తల్లిదండ్రులు**

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండలం నూకపల్లిలో గల మోడల్ స్కూల్ కు ఆర్టీసీ అధికారులు చిన్న చూపు చూపడంతో పాఠశాలలో విద్యార్థుల రోజువారి హాజరు తగ్గి విద్యార్థులు విద్యకు దూరమవుతుండగా, ఈ పరిణామం చివరికి పాఠశాల మనగడకే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విద్యార్థులు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ప్రభుత్వం విద్యార్థులకు అందుబాటులో మెరుగైన విద్యను అందించాలన్న ఆశయంతో మండలానికో మోడల్ స్కూల్ ను ఏర్పాటు చేసింది, అందులో భాగంగా మల్యాల మండలం



నూకపల్లిలో కూడా 6 తరగతి నుండి 10 వరకు మంజూరు కాగా, టెన్త్ పూర్తయిన విద్యార్థులకు ఇదే పాఠశాలలో ఇంటర్మీడియట్ అవకాశం కల్పించడానికి పాఠశాలలో ఇంటర్మీడియట్ స్థాయికి అప్ గ్రేడ్ కూడా చేసింది, దీంతో పాఠశాలకు ప్రభుత్వం ఎన్నో నిధులు కేటాయించి బిడ్డకు ప్రాధాన్యత నిస్తుండగా, పాఠశాలకు వెళ్లేందుకు రవాణా పై మాత్రం అధికారులు చిన్నచూపు చూపడంతో విద్యార్థులు చదువులకు దూరమయ్యే ప్రమాదం ఏర్పడింది, మల్యాల మండలంలోని అన్ని గ్రామాల నుండి మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థులు పాఠశాలకు చేరవేయడానికి ప్రతిరోజు మూడు బస్సులు నడిపిన ఆర్టీసీ అధికారులు ఇప్పుడు కేవలం ఒక్క బస్సును మాత్రమే నామమాత్రంగా నడుపుతుంది, దీంతో బస్సులు సరిపడక విద్యార్థులు ఒక్క బస్సుతో కుస్తీ పడుతూ, వంతుల వారిగా పాఠశాలకు విద్యార్థులు వెళ్లి పాటలు నేర్చుకుంటున్నారు, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఏర్పాటు చేసిన మోడల్ స్కూల్ కు ఆర్టీసీ బస్సులు నడపకపోవడం అవరోధంగా మారింది, దీంతో పాఠశాలలో రోజు హాజరు శాతం తగ్గిపోతుంది, క్రమంగా దీని ప్రభావం వల్ల విద్యార్థుల సంఖ్య తగ్గి రాబోయే రోజుల్లో పాఠశాలలో అడ్మిషన్ల పై ప్రభావం చూపనుంది, ఇదే సమయంలో ఇక్కడ చదివే విద్యార్థుల భవిష్యత్తు కూడా ఆందోళనకరంగా మారింది, తమ పిల్లలను పంపడానికి బస్సులు సరిపోవటం లేదని ఎన్నిసార్లు జగిత్యాల ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకోవడంలేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, రాబోయే టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులకు పాఠాలు కూడా పూర్తిస్థాయిలో అందకపోవడంతో వారి భవిష్యత్తు కూడా ఆందోళనకరంగా మారిందని అంటున్నారు, ఇదిలా ఉండగా, ఇదే విషయంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆదిత్య గురువారం బస్సులు లేక తమ విద్యార్థులు నష్టపోతున్నారని పైగా హాజరు శాతం పడిపోయి పాఠశాల మనుగడకు ప్రశ్నార్థకంగా మారుతుందని బస్సులను పెంచి రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచాలని నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జగిత్యాల డిపో అధికారులను జిల్లా విద్యాశాఖ అధికరణం కలిసి విన్నవించుకున్నారు, విద్య, విద్యార్థుల పట్ల అధికారుస్పందన ఎలా ఉంటుందో చూడాల్సిందే మరి,,,ఇదిలా ఉండగా, మండలానికి ఉన్న ఏకైక మోడల్ స్కూల్లో చేర్పించిన తమ పిల్లలకు బస్సు రవాణా సౌకర్యం ఇబ్బందికరంగా ఉందని, ఆర్టీసీ అధికారులు పట్టించుకోవడంలేదని, విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్నాయని, అధికారుల నిరక్ష ్యం పై చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవ తీసుకొని మోడల్ స్కూల్ పరిధిలోని గ్రామాల విద్యార్థులకు బస్సుల సంఖ్యను పెంచి రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

# చొప్పదండి వార్త



## టెన్త్ విద్యార్థులకు ప్యాడ్ పెన్నులు పంపిణీ

గంగాధర,ప్రభాత వార్త :



మండల కేంద్రంలోని కురిక్యాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యము ఆదేశాల మేరకు ప్యాడు, పెన్నులు, రబ్బరు మొదలైన వాటిని పంపిణీ చేశారు. సర్పంచ్ కడారి రేణుక కనకయ్య, ఏఎంసీ చైర్మన్ రజిత శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,వార్డు మెంబెర్స్ ,మహేందర్,అనిల్,మహేందర్,సెక్రటరీ జ్యోతి పాల్గొన్నారు

## భూభారతి దరఖాస్తులను త్వరతగాతిన పరిష్కరించాలి

**జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్ గౌడ్**

మల్యాల /ప్రభాతవార్త



గ్రామాల్లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను జాప్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ గౌడ్ ఆదేశించారు, గురువారం మల్యాల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు, ఈ సందర్భంగా ఆర్ ఓ ఆర్, పి డి సి ,పి ఓ బి తోపాటు భూభారతి సదస్సుల దరఖాస్తుల పెండింగ్, ఇప్పటివరకు పరిష్కరించిన వాటికి సంబంధించిన పలు రికార్డులను ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ,భూభారతి కి సంబంధించిన దరఖాస్తుల పరిష్కారంలో నిరక్ష ్యం వహించరాదని, వాటి విచారణ, స్టేటస్ చేపట్టాలన్నారు, ఎట్టి పరిస్థితుల్లో దరఖాస్తులను నిరక్ష ్యం చేయకుండా గైడ్లైన్స్ ప్రకారం తర్తగతిన పూర్తి చేయాలని సూచించారు, కార్యక్రమంలో తహసిల్దార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి తోపాటు సిబ్బంది పాల్గొన్నారు

## గుడి పేటలో పశువుల షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ శ్వేత అంజిరెడ్డి

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మండలంలోని గుడి పేటలో రైతులకు సంబంధించిన పశువుల షెడ్డు నిర్మాణానికి గురువారం గ్రామ సర్పంచ్ ఇట్టి రెడ్డి శ్వేత అంజిరెడ్డి లు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు,రైతుల పశువులకు ప్రయోజనకరంగా ఉండే ఈ షెడ్డు నిర్మాణ పనులను ఉపాధి హామీ నిధులతో చేపడుతున్నట్లు తెలిపారు, కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు అజయ్, ఉపాధి హామీ ఏపీవో శ్రీనివాస్, ఈసీ మనోజ్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ జలపతి రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, జి పి కరోబార్ ప్రశాంత్ , తో పాటుబక్కయ్య గంగన్న తదితరులు పాల్గొన్నారు,



## కంటి సమస్యల పట్ల నిరక్ష్యం చేసుకోవద్దు

**మల్యాల మేజర్ పంచాయతీ సర్పంచ్ జయ**

మల్యాల/ ప్రభాతవార్త

కంటి సమస్యల పట్ల నిరక్ష ్యం వహించకుండా, తగు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉందని, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బోట్ల జయ అన్నారు, గురువారం మల్యాల మార్కండేయ గుడి ఆవరణలో పద్మశాలి యువజన సంఘం, లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి శిబిరాన్ని ప్రారంభించారు, షుగర్,విటమిన్ లోపం, అతిగా సెల్ వినియోగం ఇతర కారణాల చేత ఏర్పడే కంటి జబ్బులు తగ్గించడానికి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు, గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి పరీక్షలు జరపడం అభినందనీయమన్నారు, ఈ సందర్భంగా, 170 మందికి పరీక్షలు నిర్వహించగా 50 మందికి శస్త్ర చికిత్స కొరకు లయన్స్ క్లబ్ జగిత్యాల ఆధ్వర్యంలో రేకుర్తి హాస్పిటల్ కు తరలించడానికి ఏర్పాట్లు చేశారు, కార్యక్రమంలో చార్టెడ్ ప్రెసిడెంట్ శ్రీరాముల సుదర్శన్, డిసిఎంసి వినోద్ కుమార్ ,అధ్యక్షులు శంకర్, కార్యదర్శి గంగాధర్, కోశాధికారి శ్రీహరి ,మల్లేశం, ఆనందం ,రాజన్న దేవదాస్,,పద్మశాలి సంఘం అధ్యక్షులు బోడ గోవర్ధన్ యువజన సంఘం అధ్యక్షులు కుసుమరాజు, గ్రామపంచాయతీ ఈవో శ్రీకాంత్, బో ట్ల ప్రసాద్, వార్డు సభ్యులు శనిగరం తిరుపతి, పాల్గొన్నారు



## నెల రోజుల పాటు భక్తులకు దర్శనమివ్వనున్న సైకత శిల్పం వెంకటేశ్వర స్వామి

**వాస్తూ పండితులు శ్రీ నంబీ వేణుగోపాలా చార్యచే ప్రారంభం**

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి 20 అడుగుల సైకత ఇసుక శిల్ప ప్రతిష్టారాధన కార్యక్రమాన్ని గురువారం ప్రముఖ జ్యోతి, వాస్తు శాస్త్ర పండితులు శ్రీ నంబీ వేణుగోపాలా చార్య కౌశిక పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు శ్రీ వెంకటేశ్వర స్వామి 21 అడుగుల ఎత్తు 40 అడుగుల వెడల్పుతో ఇసుకతో తయారైన శ్రీ వెంకటేశ్వర స్వామి శిల్ప ప్రతిష్టాపన జరిగింది. స్వామికి ఇరువైపులా అన్నమాచార్యులు గరుడ వాహనం, స్వామికి కుడి,ఎడమల గణపతి,సరస్వతి శిల్పాలను శిల్ప



కళాకారుడు బాలాజీ వరప్రసాద్ కేవలం పది రోజులలో ఎంతో అద్భుతంగా చిత్రీకరించారు. తెలంగాణలోనే అతిపెద్ద సైకత శిల్పం ఇదేనని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇసుక శిల్ప, ప్రతిష్టారాదన, కార్యక్రమం ప్రముఖ జ్యోతిష వాస్తు పౌరాణిక పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాల ఆచార్య కౌశిక గారి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఎల్ రమణ హాజరై నిర్వాహకులను అభినందించారు. ప్రముఖ ఆధ్యాత్మిక, భక్తురాలు, వేముల ఉమారాణి ధర్మ పరిరక్షణలో భాగంగా తెలంగాణలోనే అతి పెద్ద సైకత విగ్రహ ప్రతిష్టాపన సంకల్పం చేసారు నెల రోజుల పాటు దర్శనం కోసం అందుబాటులోకి తీసుకొచ్చారు. ఫిబ్రవరి 5నుండి మార్చి 5వరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో ని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నెలకొల్పిన సైకత ఇసుక శిల్ప వెంకటేశ్వర స్వామి ఆరాధన కార్యక్రమాన్ని నిర్వాహకులు వేముల ఉమారాణి, కొండ్ర రమాదేవిల ఆధ్వర్యంలో రూపాకల్పన చేయగా ఈ కార్యక్రమంలో పత్రికా విలేకరులు, రాజకీయ నాయకులు దర్శనం చేసుకగా గురువారం నుండి భక్తులు దర్శనం చేసుకోనున్నారు.

# వేములవాడ వార్త

## వార్త కథనానికి స్పందన

## చందుర్తిలో సమావేశమైన పాలకవర్గ సభ్యులు

కలిసికట్టుగా ఉండేందుకు నిర్ణయం

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు గురువారం అత్యవసరంగా సమావేశమయ్యారు, చందుర్తిలో గాడి తప్పిన గ్రామపంచాయతీ పాలన సర్పంచ్ వర్సెస్ వార్డు సభ్యులు అనే వార్త కథనం వార్త దినపత్రిక కరీంనగర్ ఎడిషన్ లో ఈనెల 5వ తేదీన ప్రచురణ కాగా స్పందించిన సర్పంచ్ పులి సత్యం పాలకవర్గ సభ్యులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వేములవాడ నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం అధికారులు మండల కేంద్రంలో బోడగుట్ట ప్రాంతంలో ప్రభుత్వ భూమిని సర్వే చేయగా పాఠశాలకు సరిపోయేంత స్థలం లేకపోవడంతో ఇతరుల కబ్జాలో ఉన్న స్థలాన్ని వెనక్కి తీసుకొని బోడగుట్ట ప్రాంతంలో పాఠశాలలను నిర్మించాలని వార్డు సభ్యులు నిరసన కార్యక్రమాలను చేపట్టారు, సర్పంచ్ కి తెలియకుండా వార్డు సభ్యులు ఏకమై పాఠశాల కోసం పోరుబాట పట్టడంతో గ్రామపంచాయతీలో సర్పంచ్, వార్డు సభ్యుల మధ్య విభేదాలు బయటపడ్డాయి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులందరూ ఏకతాటి పైకి వచ్చి అభివృద్ధి పనుల విషయంలో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించుకుందామని చర్చించారు, ఈ సందర్భంగా సర్పంచ్ సత్యం మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పాలకవర్గ సభ్యులమందరం విభేదాలు లేకుండా ఐక్యంగా ఉంటూ ముందుకు సాగుతామని కోరారు. అభివృద్ధి విషయంలో అందరం కలిసికట్టుగా ఉంటామని పాలకవర్గ సభ్యులు తెలిపారు.

## భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత

గొల్లపల్లి, ప్రభాతవార్త :

ఇటీవల నూతనంగా ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూభారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు బిఎస్ లత సూచించారు. గురువారం మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయాన్నీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని భూభారతి సంబంధించిన దరఖాస్తుల తో పాటు పలు రికార్డులను పరిశీలించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం బిఎల్ఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో బిఎల్ఓ ల పాత్ర కీలకమని ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్క ఓటరు వివరాలను నమోదు చేయాలని సూచించారు. అనర్హుల పేర్లను తొలగించి అర్హులైన వారి ఓట్లను నమోదు చేయాలని ఫోటోలు ఆధారపత్రాలు పరిశీలిస్తూ ఫారం 6,7,8 లను సక్రమంగా స్వీకరించాలని ఓట్లు నమోదు కాకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ మొబైల్ యాప్ ల ద్వారా డేటా అప్లోడ్ చేయాలన్నారు. అనంతరం మండలం లోని పలు గ్రామాలలోని యొక్క గణాంకాలు నీటిపారుదల శాఖతో సమన్వయం చేసుకుంటూ పాదరసంగా ఉండేలా చూడాలని జెపిఓ. లను ఆదేశించారు. ఈ సమావేశంలో తాహసిల్దార్ అబ్దుల్ మజీద్ ,రెవెన్యూ సిబ్బంది ,జెపిఓలో, బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.

## తిరుమలాపూర్ అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన

గొల్లపల్లి, ప్రభాతవార్త:

తిరుమలాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రం-3లో గురువారం చిన్నారులకు , అన్నప్రాసన బాలింతలకు శ్రీమంతాలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కాశ అంజలి గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. ఉప సర్పంచ్ మస్కం ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి విక్రమ్, ఎంఎల్ఎస్పీ మోనిక, అంగన్వాడి టీచర్ కే. హరిత, ఆయ కే. రమ్యశ్రీ, వివో లీడర్స్, ఆశ వర్కర్లు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు

## పంచాయతీ కార్యదర్శి కి నోటీసులు

గ్రామపంచాయతీ ట్రాక్టర్‌తో అక్రమ ఇసుక రవాణా

ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్

సర్పంచి కి సైతం నోటీసుల జారీ

వేములవాడ రూరల్, ప్రభాత వార్త:

గ్రామాల్లో చెత్త తరలింపుతో పాటు, గ్రామ అవసరాలకు మాత్రమే వినియోగించేందుకు ప్రభుత్వ కేటాయించిన గ్రామ పంచాయతీ ట్రాక్టర్లను.. అక్రమ ఇసుక తరలింపుకు వినియోగించడం కలకలం రేపుతోంది. వేములవాడ రూరల్ మండ్రల లింగంపల్లి గ్రామంలో గత ఆదివారం గ్రామ పంచాయతీ ట్రాక్టర్ తో.. అక్రమ ఇసుక తరలించిన ఘటన విధితమే. దీనిపై కలెక్టర్ కు పిర్యాధు వెళ్లడంతో..విచారణకు ఆదేశించారు. ఇందుకు సంబందించి గ్రామ సర్పంచ్, కార్యదర్శిలకు ఎంపిడిఓ షో కాస్ నోటీసులు జారీ చేశారు. వారి నుంచి వచ్చిన సమాధానం ఆధారంగా ఎంపిడిఓ, ఉన్నతాధికారులకు ఆ నివేదికను అందజేశారు. మరో వైపు రూరల్ మండల రెవెన్యూ అధికారులు సిద్ధం చేసిన నివేదిక కలెక్టర్ కు చేరింది. ఇది ఇలా ఉంటే లింగంపల్లి గ్రామంలో చెత్త తరలింపు చెప్పట్టకుండా కొద్దిరోజులుగా పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారని, వీటి పై ఎన్నిసార్లు పిర్యాదు చేసిన ట్రాక్టర్ మరమ్మతులో ఉందని చెప్పున్నారని, అలాంటిది అక్రమ ఇసుక తరలింపు కు అదే గ్రామ పంచాయతి ట్రాక్టర్ ను ఎలా వినియోగిస్తున్నారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. కాగా గ్రామం లో అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు వేములవాడ రూరల్ మండలం పోలీసులు పూర్తి స్థాయిలో నిఘా పెట్టారు. కేవలం స్థానిక ఎమ్మార్వో నుండి అనుమతి పొందిన తర్వాతే ఇసుక కు అనుమతి ఇస్తామని, లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

## విద్యార్థులకు క్విజ్ పోటీలు

చందుర్తి ప్రభాతవార్త:



జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా చందుర్తి మండలంలోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి వినయ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని, జిజ్ఞాసను, పోటీ తత్వాన్ని పెంపొందించడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. పోటీల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయికాంప్లెక్స్ స్థాయి ఈ నెల 17 న మండలంలోని అన్ని పాఠశాల సముదాయాల పరిధిలో 3, 4, 5వ తరగతి విద్యార్థులకు పోటీలు నిర్వహించబడతాయన్నారు. కాంప్లెక్స్ స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు ఈ నెల 25 న మండల స్థాయిలో తుది పోటీలు నిర్వహిస్తారన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రం విజేతలకు జ్ఞాపికలు అందజేస్తామన్నారు.

## యాంత్రికరణ పనిముట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్

పెగడపల్లి, ప్రభాతవార్త:

ప్రభుత్వం సబ్సిడీ కింద మంజూరు చేస్తున్న వ్యవసాయ యాంత్రికను పనిముట్లను రైతులు సద్విని చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో ప్రభుత్వం నుండి మంజూరైన వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లను మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి గురువారం రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూవ్యవసాయ యాంత్రీకరణ ఉపమిషన్ కింద 2025-26 సంవత్సరానికి ఫార్మ్ మెకనైజేషన్ కార్యక్రమం క్రింద సబ్సిడీపై మంజూరైన ఆధునిక వ్యవసాయ యంత్రాలు రైతులకు రోటవేటర్లు, కల్టివేటర్లు రైతులకు అందజేశామన్నారు. ఈ యంత్రాల ద్వారా భూమి సిద్ధం పనులు వేగంగా పూర్తవుతాయనివ్యవసాయ ఖర్చులు తగ్గి, శ్రమ ఆదా అవుతుందన్నారు. పంటల దిగుబడి పెరగడానికి ఇలాంటి పథకాల ద్వారా రైతుల ఆదాయం పెరగడం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, స్థానిక సర్పంచ్ ఒరగల అరుణ శ్రీనివాస్, బతకపల్లి సర్పంచ్ ముంజ మహేశ్వరి మధుకర్, ఏడు మోట్లపల్లి సర్పంచ్ మేక శివాని సుధాకర్ రెడ్డి ,ఉప సర్పంచ్ రజిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ భీమేశ్వరాలయ హుండీ ఆదాయం రూ.1.72కోట్లు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ శ్రీ భీమేశ్వరాలయంలో గత 13 రోజులకు సంబంధించిన హుండీ ఆదాయాన్ని అధికారులు గురువారం లెక్కించారు. భక్తులు స్వామివారికి కానుకుల రూపంలో మొత్తం 1కోటి 72లక్షల 76వేల 469 రూపాయల నగదును సమర్పించారు. నగదుతోపాటు 75 గ్రాముల 300 మిల్లీ గ్రాముల మిశ్రమ బంగారం, అలాగే 6 కిలోల 800 గ్రాముల మిశ్రమ వెండి లభించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, ఏసీ కార్యాలయ పరిశీలకులు రాజమౌళి, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు. ఎస్‌పీఎఫ్, హోంగార్డు సిబ్బంది కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయగా, ఆలయ సిబ్బందితోపాటు శివరామకృష్ణ భజన మండలి సభ్యులు లెక్కింపు ప్రక్రియలో చురుగ్గా పాల్గొన్నారు.

## చల్లంగ చూడు.. పోచమ్మ తల్లి

చందుర్తి ప్రభాతవార్త:



పోచమ్మ తల్లీ.. చల్లంగా చూడమ్మా అంటూ గురువారం మహిళలు చలి బోనాలు సమర్పించారు. చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన మహిళలు గ్రామంలోని ముత్యాల పోచమ్మ, గ్రామ పోచమ్మ తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. తల్లి చల్లంగా చూడమ్మా అంటూ రాత్రిపూట వండి ఉంచిన బోనాలను ఉదయం నైవేద్యంగా సమర్పించారు. కాగా గంగాపుత్ర సంఘం మహిళలు ఆలయానికి బోనంతో తరలివెళ్ళిన మహిళలు ఇందిరమ్మ చీరలను ధరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీంతో నెట్టింట ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరిని చల్లంగా చూడు పోచమ్మ తల్లీ అంటూ సోషల్ మీడియాలో పోస్టు వైరల్ అయింది.

## చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ పరీక్షలు

డిజిటల్ ఎక్స్ రే ద్వారా వ్యాధి గుర్తింపు

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం క్షయ (టీబీ) పరీక్షలు నిర్వహించారు, రాజన్న సిరిసిల్ల జిల్లాను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ప్రభుత్వం, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకొని చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి టీబీ గుర్తింపు యంత్రాన్ని కేటాయించారు, యంత్రాన్ని 15 రోజుల క్రితం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించగా గురువారం టెక్నీషన్ లు 20 మందికి క్షయ పరీక్షలు నిర్వహించి ఎక్స్ రే తీశారు, ఈ సందర్భంగా వైద్యాధికారిని కృష్ణవేణి మాట్లాడుతూ చందుర్తి మండలం లో టీబీ నివారణ కోసం ప్రత్యేక మిషన్ ద్వారా ఎక్స్రేలు తీయడం జరుగుతుందని, టీబీ నివారణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో చందుర్తి వైద్యాధికారి కృష్ణవేణి, సిహెచ్ ఓ శశికళ, హెచ్ ఈ ఓ లు ఆంజనేయులు, రాజేందర్ ఎక్స్రే టెక్నిషన్ లు గంగాధర్, జేత్యా మహిపాల్, బాలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు,

# మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు

గొల్లపల్లి,ప్రభాతవార్త:



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చొప్పదండిలో నిర్వహించిన ఎన్నికల సభకు భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేసిన పోలీసులు, సభకు హాజరవుతున్న సమయంలో పెండింగ్ బిల్లుల అంశంపై మాజీ సర్పంచులు నిరసనలు తెలిపే అవకాశం ఉందని భావించి మండలంలోని మాజీ సర్పంచులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు నేరెళ్ల గంగారెడ్డి మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి కోసం గతంలో చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులను ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంచడం తీవ్ర అన్యాయమని ఆరోపించారు. బిల్లులు విడుదల కాకపోవడంతో కొంతమంది మాజీ సర్పంచులు తీవ్ర మానసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్యలకు పాల్పడ్డారని, మరికొందరు భారీ అప్పుల ఊబిలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామాభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి మాజీ సర్పంచులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# నైపుణ్యాలపై ఏడు రోజుల శిక్షణ

### గోదావరిఖని యూనివర్సిటీ పీజీ కళాశాలలో కార్యక్రమం

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** గోదావరిఖని స్థానిక యూనివర్సిటీ పీజీ



కళాశాలలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉద్యోగిత నైపు ణ్యాలపై ఏడు రోజుల శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఈ. మనోహర్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సంభాషణ నైపుణ్యాలు, సమస్యల పరిష్కార పద్ధతులు, రెజ్యూమ్ తయారీ, ఇమెయిల్ పంపిణీ విధానం, స్వాట్ విశ్లేషణ, నిర్ణయాలు తీసుకునే సామర్థం, తార్కిక ఆలోచన, విమర్శనాత్మక ఆలోచన, గ్రూప్ డిస్కషన్, కృత్రిమ మేధస్సు ఆధారిత సాధనాలు, ప్రజెంటేషన్ నైపుణ్యాలు, వ్యక్తిగత సంబంధ నైపుణ్యాలపై శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణ తరగతుల అనంతరం వివిధ బహుళజాతి కంపెనీల ద్వారా క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఈ. మనోహర్‌తో పాటు మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ బాధ్యులు పవిత్ర, భవాని, పి. తిరుపతి, శివ, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి.. ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా

### 49 వార్డు కౌన్సిలర్ అభ్యర్థిపిప్పరి అనిత శ్రీనివాస్

జగిత్యాల,అర్బన్ ప్రభాతవార్త:





జగిత్యాల పట్టణంలోని 49వ వార్డు కౌన్సిలర్‌గా తనకు మరోసారి అవకాశం కల్పిస్తే, వార్డును అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థి పిప్పరి అనిత శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం వార్డులో మహిళలు, యువత, వివిధ సంఘాల నాయకులతో కలిసి ఆమె భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వార్డులోని అనేకమంది ప్రజలు పాల్గొని అనిత శ్రీనివాసుకు వార్డులోని ప్రజలందరూ మద్దతు ఉంటాదని పేర్కొన్నారుఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారం సందర్భంగా అనిత శ్రీనివాస్ మాట్లాడుతూ గత కౌన్సిల్‌లో సభ్యురాలిగా వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేశానని గుర్తు చేశారు. వార్డులోని ప్రతి కాలనీలో సి.సి. రోడ్లు, మురికి కాలువల నిర్మాణం చేపట్టడంతో పాటు, అర్హులకు పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు అందేలా చూశామని వివరించారు. వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పదవి కోసం కాకుండా, మీ ఇంటి బిడ్డగా సేవ చేసేందుకు నిరంతరం పాటుపడతానని ఆమె పేర్కొన్నారు. ఇళ్ల వద్దకు వచ్చిన అనిత శ్రీనివాస్‌కు ఓటర్లు ఘన స్వాగతం పలికారు. గతంలో చేసిన అభివృద్ధి పనులే ఆమెను మళ్లీ గెలిపిస్తాయని పలువురు వార్డు ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న నాయబ్ తహసీల్దార్

### రోడ్డు ప్రమాద బాధితుడికి తక్షణ సాయం



**ముత్తారం, ప్రభాతవార్త:** విధి నిర్వహణలోనే కాకుండా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలోనూ తన ఉదారతను చాటుకున్నారు ముత్తారం నాయబ్ తహసీల్దార్ షఫీ అహ్మద్. మంథని పెద్దపల్లి ప్రధాన రహదారిపై రాఘవాపూర్ ఇటుక బట్టీల వద్ద జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో బైక్ పై వెళ్తున్న వ్యక్తి ఒక్కసారిగా కిందపడిపోవడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. రక్తపు మడుగులో రోడ్డుపై పడి ఉన్న బాధితుడిని చూసి చాలామంది వెళ్ళిపోతున్నా, అదే సమయంలో ముత్తారం నుండి విధులు ముగించుకుని పెద్దపల్లి వెళ్తున్న నాయబ్ తహసీల్దార్ షఫీ అహ్మద్ వెంటనే స్పందించారు.

ఆయన తన వాహనాన్ని ఆపి, గాయపడిన వ్యక్తి పరిస్థితిని గమనించి వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్ వచ్చే వరకు అక్కడే ఉండి, బాధితుడికి ధైర్యం చెప్పడమే కాకుండా, దగ్గరుండి అతడిని అంబులెన్స్‌లో ఎక్కించి ఆసుపత్రికి పంపించారు. సమయానికి స్పందించి ప్రాణాలు కాపాడిన అధికారి సమయస్ఫూర్తిని చూసి అటుగా వెళ్తున్న బాటసారులు, స్థానికులు ఆయనను అభినందించారు.

# మహిళా సంఘ భవనానికి భూమి పూజ

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని రాఘువపట్నం గ్రామంలో మహిళా గ్రామ సంఘ భవన నిర్మాణానికి స్థానిక సర్పంచ్ కాసారపు భవాని అరవిందు గౌడ్ గురువారం భూమి పూజ చేశారు. ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైన రూ.10 లక్షల వ్యయంతో మహిళా సంఘ భవన నిర్మాణం చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ భవనం ద్వారా గ్రామంలోని మహిళా సంఘాల కార్యకలాపాలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిరవేణి రవి, వార్డ్ సభ్యులు బొమ్మెల మధు, బుర్ర తిరుపతి, శ్రీపతుల లత, కాళ్ల జామున, ఎండ్రికాయల గంగాధర్, కోమల్ల హనుమంతు, గ్రామ సంఘాల అధ్యక్షులు, పంచాయతీ కార్యదర్శి నరేష్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్, వీఓఏలు నీరజ, జీవన్, మల్లీశ్వరి, ఎఫ్ఏ మహేందర్ రెడ్డి, టీఏ రాజేందర్‌తో పాటు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# గణపతి ఆలయంలో అభిషేకం

ధర్మపురి,ప్రభాతవార్త.



సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో గల గణపతి ఆలయంలో గురువారం అర్చకులు అభిషేక నిర్వహించారు. ఉదయం వేళలో వేద పండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, అర్చకులు విశ్వనాథ శర్మ లు స్వామివారికి గణపతి ఉపనిషత్ లతో



అభిషేకం, హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు గణపతి ఆలయంతో పాటు, శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వార్లను దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

# తొలగించని విద్యుత్ స్తంభం అడుగుభాగం

### భయపడుతున్న వాహనదారులు



**గొల్లపల్లి, ప్రభాతవార్త:**గొల్లపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో నిత్యం జనసంచారం, వాహన రద్దీ ఉండే ప్రాంతంలో గత కొన్ని నెలల క్రితం ఒక విద్యుత్ ఇనుప స్తంభాన్ని తొలగించారు. అయితే ఆ స్తంభానికి సంబంధించిన ఇనుప అడుగు భాగాన్ని పూర్తిస్థాయిలో తొలగించకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. విద్యుత్ స్తంభాలు తొలగించిన గుత్తేదారు నిరక్ష ్యంగా వ్యవహరించి స్తంభాన్ని అర్ధాంతరంగా వదిలివేయడంతో ఎప్పుడైనా ప్రమాదం సంభవించే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఆ ఇనుప భాగం స్పష్టంగా కనిపించకపోవడంతో వాహనాలు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ఎవరైనా ఆ స్తంభంపై పడితే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉందని వారు చెబుతున్నారు. ఈ ప్రమాదకర పరిస్థితిని గమనించిన పక్కనే ఉన్న ఓ దుకాణదారు తాత్కాలికంగా ప్లాస్టిక్ టబ్బును ఏర్పాటు చేసి హెచ్చరికగా ఉంచడం విశేషం. అయితే ఇది శాశ్వత పరిష్కారం కాదని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకముందే అట్టి ఇనుప స్తంభం అడుగుభాగాన్ని పూర్తిస్థాయిలో తొలగించి ప్రజల భద్రతను కాపాడాలని వాహనదారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న జి స్కిల్స్ అధినేత



**గొల్లపల్లి, ప్రభాతవార్త:**గొల్లపల్లి మండల కేంద్రంలోని ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లిని జి స్కిల్స్ డెవలప్మెంట్ సంస్థ అధినేత ముంజంపల్లి రమేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముంజంపల్లి రమేష్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల నుంచి అనేక మంది యువతీ యువకులు నైపుణ్యాల లేమి కారణంగా నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని మార్చాలనే సంకల్పంతోనే జి స్కిల్స్ డెవలప్మెంట్ సంస్థను స్థాపించామని చెప్పారు. సంస్థ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందించి మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ లక్ష ్యమని వెల్లడించారు. పెద్దమ్మతల్లి ఆశీస్సులతో సంస్థ ఎల్లవేళలా విజయవంతంగా కొనసాగాలని కోరుకున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల బాంధవులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలకు మంథనిలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మ్షంథని రూరల్ ప్రభాతవార్త: మంథనిలో గోదావరి పుష్కరాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని గౌతమేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మంథని గౌతమేశ్వర ఆలయం వద్ద గోదావరి పుష్కరాల సమయంలో రోజుకు రెండు లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఇక్కడ సురబండేశ్వర్ స్వామి టెంపుల్ నుండి శివాలయం వరకు ఉన్న ఘాట్ వద్ద ఇన్ అండ్ ఔట్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డిఓ సురేష్, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, ఇ.వై.టీం. తరీ ఖాన్, జై దీప్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మృత్యుంజయుడికి అశ్రుతర్పణం



- కదిలిన జనం..కన్నీరైన మంథని
- జననేత రాంరెడ్డికి అంతిమ వీడ్కోలు
- వేలాదిమంది అశ్రునయనాల మధ్య కాటి వరకు కన్నీటి యాత్ర
- తుపాకీ తూటాలకు బెదరని సింహం
- అనంతలోకాలకు పయనం

ముత్తారం, ప్రభాతవార్త:







మంథని నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, ప్రజా నాయకుడు చందుపట్ల రాంరెడ్డి అంతిమ యాత్ర గురువారం అత్యంత శోకతప్త హృదయాల మధ్య సాగింది. తన రాజకీయ ప్రస్థానంతో నియోజకవర్గ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఈ 'మృత్యుంజయుడి'కి వీడ్కోలు పలికేందుకు అభిమానులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చారు.

### హైదరాబాద్ నుండి స్వగృహానికి..

కన్నీటి స్వాగతంమంగళవారం హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో కన్నుమూసిన రాంరెడ్డి భౌతిక కాయాన్ని బుధవారం రాత్రి మంథనిలోని ఆయన స్వగృహానికి తరలించారు. అప్పటికే వేచి ఉన్న వేలాది మంది అభిమానులు, కార్యకర్తలు ఆయన భౌతిక కాయాన్ని చూడగానే కన్నీటి పర్యంతమయ్యారు. రాత్రంతా ప్రజలు ఆయన నివాసం వద్ద బారులు తీరి నివాళులర్పించారు.

### రాజకీయ దిగ్గజాల పరామర్శ

రాష్ట్ర మంత్రు దుద్దిల్ల శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ వెంకటస్వామి, అదేవిధంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎంపీ వెంకటేష్ నేత, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, మాజీ జడ్పిటిసిలు నాగినేని జగన్మోహన్ రావు, మైదం భారతి వరప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి, రాష్ట్ర నాయకులు నల్లా మనోహర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మంథని అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్‌తోపాటు పలువురు రాంరెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మంథని రాజకీయాల్లో రాంరెడ్డి ఒక ధైర్యవంతుడైన నేతగా గుర్తింపు పొందారని, ఆయన మరణం నియోజకవర్గానికి తీరని లోటని పేర్కొన్నారు. రాంరెడ్డి సతీమణి సుమతి రెడ్డి, కుమారులు సునీల్ రెడ్డి, అనిల్ రెడ్డిలను మంత్రి ఓదార్చారు.

### మంథని నుంచి సీతంపేట వరకు..

గురువారం ఉదయం మంథనిలోని ఆయన నివాసం నుండి అంతిమ యాత్ర ప్రారంభమైంది. రాంరెడ్డి పార్థివ దేహాన్ని పూలతో అలంకరించిన వాహనంలో ఉంచి ఊరేగింపుగా తీసుకెళ్లారు. 'రాంరెడ్డి అమర్ రహే.. జోహార్ రాంరెడ్డి' అంటూ అభిమానులు చేసిన నినాదాలు మిన్నంటాయి.

### గ్రామగ్రామాన నివాళులు:

ఈ యాత్ర మంథని మండలం సూరయ్యపల్లి, కాకర్లపల్లి, రామకృష్ణాపూర్ గ్రామాల మీదుగా సాగింది. ప్రతి గ్రామంలోనూ ప్రజలు రోడ్ల పైకి వచ్చి తమ మాజీ ఎమ్మెల్యేకు కన్నీటి నివాళులు అర్పించారు.

### ముగిసిన ప్రయాణం

చివరగా ముత్తారం మండలం సీతంపేట (సీతంపల్లి) లోని ఆయన వ్యవసాయ క్షేత్రానికి పార్థివ దేహం చేరుకుంది. అక్కడ కుటుంబ సభ్యులు, బంధువుల రోదనల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు.

### మూగబోయిన మంథని

ఒక సామాన్య సర్పంచ్ స్థాయి నుండి ఎమ్మెల్యే వరకు ఎదిగి, ఎన్నో ఆపదలను, చివరకు మృత్యువును సైతం ఎదిరించిన రాంరెడ్డి ప్రస్థానం నేటితో ముగిసింది. ఆయన మరణంతో మంథని నియోజకవర్గంలో విషాద ఛాయలు అలముకున్నాయి. పార్టీలకు అతీతంగా నాయకులు, ప్రజలు ఆయన సేవలను స్మరించుకుంటూ ఈ కన్నీటి యాత్రలో భాగస్వాములయ్యారు.

# అభివృద్ధికి పట్టాభిషేకం

## 5వ వార్డులో గుజ్జుల కుమార్ విజయకేతనం ఖాయం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వంలో 5వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గుజ్జుల కుమార్ తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. వార్డు అభివృద్ధిని కాంక్షిస్తూ ఆయన చేపట్టిన ప్రచారానికి ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోంది. కేవలం మాటలకే పరిమితం కాకుండా, గడిచిన కాలంలో తన వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ఆయన చేసిన కృషి నేడు ఆయనకు శ్రీరామరక్షగా నిలుస్తోంది. ముఖ్యంగా సుమారు 3 కోట్ల 85 లక్షల రూపాయల భారీ వ్యయంతో వార్డులో సి.సి. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు చేపట్టి, ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చారు. ఈ అభివృద్ధి పనులే నేడు ఆయన గెలుపుకు బలమైన పునాదులుగా మారాయి. వార్డులోని ప్రతి గల్లీలో పర్యటిస్తున్న గుజ్జుల కుమార్‌కి మహిళలు హారతులు పట్టి, బ్రహ్మరథం పడుతున్నారు. ప్రజలతో మమేకమవుతూ, వారి సమస్యలను ఆలకించే ఆయన గుణంపై వార్డు వాసులు ప్రశంసలు కురిపిస్తున్నారు.



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా, చేతి గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే, భవిష్యత్తులో వార్డును మరింతగా అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇస్తున్నారు. అభివృద్ధికి చిరునామాగా నిలిచిన కుమార్‌ని గెలిపించుకోవడం తమ బాధ్యతని వార్డు ప్రజలు ఏకగ్రీవంగా నిర్ణయించుకున్నట్లు కనిపిస్తోంది. ఫిబ్రవరి 11వ తేదీన జరగబోయే పోలింగ్‌లో ఓటర్లందరూ పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి, సీరియల్ నెంబర్ 1 లోని చేతి గుర్తుపై తమ అమూల్యమైన ఓటును వేసి, గుజ్జుల కుమార్‌ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆయన గెలుపుతోనే 5వ వార్డు ప్రగతి సాధ్యమని ముక్తకంఠంతో చాటుతున్నారు.

# ప్రతి ఓటరుకూ ఓటరు స్లిప్పు తప్పనిసరి

## అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ ఆదేశం

గోదావరిఖని ,ప్రభాతవార్త: రామగుండం మునిసిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రతి ఓటరుకు తప్పనిసరిగా ఓటరు స్లిప్పు అందజేయాలని అదనపు కలెక్టర్ రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ సూచించారు. గురువారం ఎన్‌టీపీసీ-పిటీఎస్ కాకతీయ కళ్యాణ మండపంలో అంగన్వాడీ టీచర్లు, మెప్మా ఆర్పీలు, వార్డు అధికారులు, వార్డు అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామగుండం నగర పాలక సంస్థ ఎన్నికలకు సంబంధించి ఒక్కో పోలింగ్ కేంద్రానికి సగటున 750 మంది ఓటర్లు ఉండేలా మొత్తం 277 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటరు స్లిప్పులు పంపిణీ చేసే సమయంలో ఆయా ఓటర్లకు పోలింగ్ కేంద్రం చిరునామా స్పష్టంగా తెలియజేయాలని, ఓటు వేయడానికి వచ్చే సమయంలో ఒరిజినల్ గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని అవగాహన కల్పించాలని సూచించారు .ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకులు పద్మజా రాణి, సుజాత, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్, శిక్షకులు స్వరూప్ చంద్, కేదం శ్రీనివాస్, జె. శ్రీనివాస్, రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శంకర్ రావు, ఖాజా, మెప్మా టీఎంసీ మోనిక, ఆర్వోలు, ఏఆర్వోలు, సీఓలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామా.. సేవలో సాటిలేని నాయకుడు

## 15వ వార్డు అభ్యర్థి కొలిపాక శ్రీనివాస్



పెద్దపల్లి, ప్రభాతవార్త: రాజకీయం అంటే అధికారం కాదు.. అంకితభావంతో కూడిన సేవ అని నిరూపిస్తూ, పెదపల్లి మున్సి పాలిటీ 15వ వార్డు అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు మాజీ కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్. గతంలో వార్డ్ కౌన్సిలర్‌గా ఏకగ్రీవంగా (యూనానిమస్) ఎన్నికై, వార్డు రూపురేఖలను మార్చిన ఘనత ఆయనకు దక్కుతుంది. ఈసారి ఎన్నికల బరిలో 15వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నిలుస్తూ భవిష్యత్తు ప్రణాళికలతో ప్రజల ముందుకు వస్తున్నారు.గతంలో తన పదవీ కాలంలో కొలిపాక శ్రీనివాస్ గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. మౌలిక వసతుల కల్పనలో రాజీ పడకుండా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలను మెరుగుపరిచారు. పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తూ, ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు చేరడంలో కీలక పాత్ర పోషించారు. ఏ కష్టం వచ్చినా అండగా నిలబడే నాయకుడిగా వార్డు ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారు.కేవలం రాజకీ యాలకే పరిమితం కాకుండా, తమ కుటుంబ సభ్యులతో కలిసి తన కుల దైవమైన పెద్దమ్మతల్లి ఆలయాన్ని నిర్మించి తన భక్తిని, సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా ప్రజలను ఏకం చేస్తూ, ధార్మిక చింతనలోనూ ముందున్నారు.అనుభవం, నిబద్ధత, అభివృద్ధి చేసే సత్తా ఉన్న కొలిపాక శ్రీనివాస్‌ని మరోసారి ఆశీర్వదించాలని వార్డు ప్రజలు కోరుకుంటున్నారు. సంక్షేమమే ఊపిరిగా, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆయనను గెలిపించుకోవడం ద్వారా 15వ వార్డు మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# సింహానికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

## -18వ వార్డు అభ్యర్థి కొలిపాక సంపత్



పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రజా సేవలో నిరంతరం నిమగ్నమై, 18వ వార్డు ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న యువ నాయకుడు కొలిపాక సంపత్ ఈసారి ఎన్నికల బరిలో సింహం గుర్తు ఆల్ ఇండి యా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా నిలుస్తున్నారు. గత పదేళ్లుగా వార్డులో నెలకొన్న సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, వాటి పరిష్కారమే లక్ష్యంగా ఆయన ముందుకు సాగుతున్నారు. సామాన్య ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడంలో ఆయన ముందు వరుసలో ఉంటారు.వార్డులో మెరుగైన మౌలిక వస తుల కల్పన, యువతకు ఉపాధి అవకాశాల పట్ల అవగాహన, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి చేరేలా చూడటమే తన ప్రథమ ప్రాధాన్యత అని ఆయన పేర్కొంటున్నారు. సింహం గుర్తుపై పోటీ చేస్తున్న కొలిపాక సంపత్‌కి వార్డు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. నిబద్ధత కలిగిన నాయకత్వాన్ని ఎన్నుకోవడం ద్వారానే 18వ వార్డు ఆదర్శవంతంగా మారుతుందని ప్రజలు భావిస్తున్నారు. అభివృద్ధికి బాటలు వేసే కొలిపాక సంపత్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన మద్దతుదారులు కోరుతున్నారు.

# ఫుట్‌బాల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

## -52వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి గడ్డం రవీందర్ (పతంగి రవి)

గోదావరిఖని ప్రభాతవార్త :



52 డివిజన్‌లో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సేవా దృక్పథంతో గడ్డం రవీందర్ అలియాస్ పతంగి రవి తన అభివృద్ధి ప్రణాళికలను ప్రజల ముందుంచుతున్నారు. సమాజంలోని నిరుపేద వర్గాల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని పలు కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. నిరుపేద కుటుంబాల్లో అమ్మాయిల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఒక్కో వివాహానికి రూ.51,000 సహాయం అందించనున్నట్లు పేర్కొన్నారు. విద్యలో మెరిట్ ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులతో చదువు కొనసాగించలేని విద్యార్థులకు రూ.21,000 వేర ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహించనున్నట్లు వెల్లడించారు.అలాగే 52 డివిజన్ పరిధిలోని వృద్ధులకు నెలకు రూ.500 పెన్షన్ అందించే విధానాన్ని ప్రతిపాదించారు. భద్రతా చర్యల్లో భాగంగా డివిజన్‌లో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా ప్రజలకు మరింత రక్షణ కల్పించాలనే ఆలోచన ఉందన్నారు. సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇస్తూ గణేష్ మండపాలు, దుర్గామాత మండపాలకు విగ్రహాలను భక్తితో ఉచితంగా అందించే కార్యక్రమాలను ఐదేళ్ల పాటు కొనసాగించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం, భద్రత, విద్య, సామాజిక బాధ్యతలను సమన్వయపరుస్తూ 52 డివిజన్‌ను అభివృద్ధి దిశగా నడిపించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

## సంగంపల్లి,కల్లెడ గ్రామాల్లో మహిళా సమాఖ్య భవనాలకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ భూమి పూజ

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ సంగంపల్లి గ్రామంలో 10 లక్షలతో,కల్లెడ గ్రామంలో 20 లక్షలతో రెండు మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి గురువారం రోజున జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు మల్లయ్య,గంగోత్రి పరశురామ్ గౌడ్,ఉప సర్పంచ్ లు మల్లవ్వ జనార్ధన్,జి మల్లయ్య,ఎమ్మార్వో వరందన్ ఎంపీడీవో రమాదేవి డి ఈ మిలింద్ ఎంపిఓ రవి బాబు సీనియర్ నాయకులు మహేశ్వర్ రావు గడ్డం నారాయణ రెడ్డి బాల ముకుందం మాజీ పాక్స్ చైర్మన్ సందీప్ రావు,మాజీ సర్పంచ్ మహేశ్వర్ రావు,హరి కిషన్ రావు రాజన్న మొగిలి అంజన్న మహేష్ సత్తవ్వ వార్డు సభ్యులు ప్రజలు మహిళ సంఘ నాయకులు యూత్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పలు రూరల్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల పట్టణంలోని రాజేషుని గుట్ట 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో అత్యవసర మరమ్మత్తుల కారణంగా శుక్రవారం రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల పాటు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు జగిత్యాల విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ కె.గంగారాం!!ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విద్యుత్ కోత ప్రధానంగా!!హస్నాబాద్, లింగంపేట్,రైల్వే స్టేషన్ చెల్గల్ ప్రాంతాలలోని ఇండస్ట్రియల్!!వినియోగదారులపై ప్రభావం చూపుతుంది.మరమ్మత్తు పనుల దృష్ట్యా పారిశ్రామిక వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని డివిజనల్ ఇంజనీర్ కోరారు.

## ప్రకృతి వ్యవసాయ విస్తరణకు అడుగులు

### శ్రీరాములపల్లిలో

### జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ క్షేత్ర పర్యటన

కొడిమ్యాల, ప్రభాతవార్త:

నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ (ఎన్ఎమ్ఎన్ఎఫ్) పథకం అమలులో భాగంగా ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రోత్సహించేందుకు కొడిమ్యాల మండలానికి ఒక క్లస్టర్‌ను ఎంపిక చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో ఆయన పర్యటించి గోగూరి గోపాల్ రెడ్డి పశువుల ఫారాన్ని సందర్శించారు. అనంతరం సేంద్రీయ పద్ధతిలో సాగు చేస్తున్న కూరగాయల పంటలు, డ్రాగన్ ఫ్రూట్ తోట, ఆయిల్ పామ్ తోటలను పరిశీలించి రైతులకు సాంకేతిక సూచనలు చేశారు. ప్రకృతి వ్యవసాయం వల్ల భూసారం దెబ్బతినకుండా నిలబెట్టుకోవచ్చని, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గడంతో గాలి, నీరు కలుషితం కాకుండా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. తక్కువ పెట్టుబడితో నాణ్యమైన పంట దిగుబడి సాధించవచ్చని, రైతులు ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ప్రకృతి సాగు ద్వారా దీర్ఘకాలిక వ్యవసాయ అభివృద్ధి సాధ్యమవుతుందని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన నేల, నీరు అందించేందుకు ఇది ఉత్తమ మార్గమని వివరించారు. క్లస్టర్ స్థాయిలో రైతులకు శిక్షణలు, అవగాహన కార్యక్రమాలు, సాంకేతిక సహకారం అందించనున్నట్లు తెలిపారు. ఏడీఏ రాజుల నాయుడు, టెక్నికల్ ఏవో శ్రీనివాస్, ఏఈఓ రాజేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ ఇంచార్జి సర్పంచ్ చల్ల శ్రీనివాస్, కృషి సఖిలు రమాదేవి, లత, పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### మున్సిపల్ ఎన్నికల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్ రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




మున్సిపల్ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.మున్సిపల్ ఎన్నికల పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జగిత్యాల జిల్లా కలెక్టర్ లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు.జగిత్యాల కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పి అశోక్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలను షెడ్యూల్ ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ లకు ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్ కు అవసరమైన మేర బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేసుకోవాలని, పోలింగ్ బృందాలు , డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత మున్సిపాలిటీలలో చైర్ పర్సన్, కార్పొరేషన్లలో మేయర్ ఎన్నిక కోసం ఫారం 2 లను సిద్ధం చేసి సంసిద్ధం కావాలని, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ఇతర ప్రజాప్రతినిధులకు ముందుగానే సమాచారం అందించాలని అన్నారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూజిల్లాలోని 5 మున్సిపాలిటీల ఎన్నికలకు మరియు పోలింగ్ కు మరియు కౌంటింగ్ కు ఎన్ని రకాల ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు.ఇందుకుగాను స్పెషల్ ఆఫీసర్లు, నోడల్ అధికారులు, కావలసిన సిబ్బందిని నియమించామని తెలిపారు. రెండవ రాండమైజేషన్ పూర్తిచేశామని తెలిపారు. 5 మున్సిపాలిటీలో జరుగు ఎన్నికలకు అవసరమైన పోలింగ్ మరియు కౌంటింగ్ సిబ్బందిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన సిబ్బందికి పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించు విధులపై తగిన శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు అన్నివిధాలుగా సిద్ధం గా ఉన్నామని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూజిల్లాలోని 5 మున్సిపాలిటీలలో జరగనున్న ఎన్నికలు మరియు పోలింగ్ ల కొరకు బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా మరియు సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్, క్రిటికల్ పోలింగ్ లను గుర్తించి తగిన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్, జెడ్పి సి ఈ వో గౌతమ్ రెడ్డి, నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాము తనిఖీభద్రత ఏర్పాట్లు, సిసి కెమెరాల పనితీరులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు గురువారం రోజున జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ దరూర్ క్యాంప్ లో గల ఈవీఎం లను భద్రపరిచిన గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూప్రతినెల ఈవీఎం లను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్ లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు.గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతతో పర్యవేక్షి ంచాలని సిబ్బందికి సూచించారు.ఈ పర్యవేక్షణలో అదనపు కలెక్టర్ బిఎస్ లత ,జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మరియు కలెక్టరేట్ ఏవో హకీమ్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ మరియ తదితరులు పాల్గొన్నారు.

## గూమ్లాపూర్ సభలో సీఎం హామీలు..

### జగిత్యాల అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం గూమ్లాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన-ప్రగతి బాట బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల అభివృద్ధిపై కీలక హామీలు ఇచ్చారు.సభలో ప్రసంగించిన సీఎం రేవంత్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు అందజేశారని తెలిపారు. జగిత్యాల యావర్ రోడ్డు విస్తరణకు వినతి అందిందని, ఆ రోడ్డును తప్పకుండా విస్తరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే వాలంటరీ ల్యాండ్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్,కేంద్రీయ విద్యాలయం ,మినీ స్టేడియం ఏర్పాటు ప్రతిపాదనను కూడా అమలు చేస్తామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా. ముఖ్యమంత్రి కి జగిత్యాల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.

## ఆశీర్వదించండి.. ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా

### 49 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పిప్పరి అనిత శ్రీనివాస్

జగిత్యాల,అర్బన్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలోని 49వ వార్డు కౌన్సిలర్‌గా తనకు మరోసారి అవకాశం కల్పిస్తే, వార్డును అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థి!!పిప్పరి అనిత శ్రీనివాస్!!ధీమా వ్యక్తం చేశారు.గురువారం వార్డులో మహిళలు, యువత, వివిధ సంఘాల నాయకులతో కలిసి ఆమె భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో వార్డులోని అనేకమంది ప్రజలు పాల్గొని అనిత శ్రీనివాసుకు వార్డులోని ప్రజలందరూ మద్దతు ఉంటాదని పేర్కొన్నారుఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు.ప్రచారం సందర్భంగా అనిత శ్రీనివాస్ మాట్లాడుతూ గత కౌన్సిల్‌లో సభ్యురాలిగా వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేశానని గుర్తు చేశారు.వార్డులోని ప్రతి కాలనీలో సి.సి. రోడ్లు, మురికి కాలువల నిర్మాణం చేపట్టడంతో పాటు, అర్హులకు పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు అందేలా చూశామని వివరించారు. వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.పదవి కోసం కాకుండా, మీ ఇంటి బిడ్డగా సేవ చేసేందుకు నిరంతరం పాటుపడతానని ఆమె పేర్కొన్నారు. ఇళ్ల వద్దకు వచ్చిన అనిత శ్రీనివాస్‌కు ఓటర్లు ఘన స్వాగతం పలికారు.గతంలో చేసిన అభివృద్ధి పనులే ఆమెను మళ్లీ గెలిపిస్తాయని పలువురు వార్డు ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# మానిఫెస్టో ను దిక్సూచిగా భావించి పనిచేస్తాం

### ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు మానిఫెస్టోను తాము దిక్సూచిగా భావించి పనిచేస్తామని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా గురువారం మంథని పట్టణంలోని పలు వార్డులలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సంబంధించిన ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ నగర్, ముత్యాలమ్మ వాడ, బోయినపేట, దుబ్బగూడెం, గొల్లగూడెం ప్రజలతో



మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించు కుంటే మున్సిపల్ ను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లొచ్చునని ప్రజలందరూ కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించాలని కోరారు. మంథని పట్టణ ప్రజలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అసెంబ్లీ ఎన్నిక సమయంలో తాము ప్రకటించిన మానిఫెస్టో ను పార్టీ ప్రభుత్వం దిక్సూచిగా భావించి ముందుకు సాగుతున్నామని. టిఆర్ఎస్ పార్టీ వాళ్లకి కళ్ళు కనిపించక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వారిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఆయన అన్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్ , మండల అధ్యక్షులు ప్రసాద్ ,కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, శశి భూషణ్ కాచే, కొత్త శ్రీనివా స్ , పోలు శివ, కాంగ్రెస్ నాయకులు జమీల్ అ హ్మ ద్ , బోడ్డెళ్ల ఆనంద్ , పర్షవేనా మోహన్ యా దవ్, మహిళ నాయకులు అయేషా, మహే శ్వరి తో పాటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పోలు రజిత, ముస్కుల సహేందర్ రెడ్డి, శ్రీపతి బానయ్య, నూకల కమల్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని ఓదార్చిన మంత్రి దుద్దిళ్ల

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయ పరిధిలోని గోకుల్ నగర్ చెందిన బాదం రవికిరణ్ పురుగుల మందు సేవించి మృతి చెందగా గురువారం కల్వచర్ల గ్రామంలో అంతిమయాత్రలో మంత్రి దిద్దిన శ్రీధర్ బాబు పాల్గొని మృతునికి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. మృతుడు రవి కిరణ్ మృతి పట్ల ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ అంతిమయాత్రలో గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డికి కన్నీటి వీడ్కోలు

### సీతంపల్లి ఫామ్ హౌస్ లో అంతక్రియలు

### నివాళులు అర్పించిన రాష్ట్ర మంత్రులు

మంథని ప్రభాతవార్త:

మంథని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రామ్ రెడ్డి అంత్యక్రియలు గురువారం ఆయన స్వగ్రామం ఖమ్మంపల్లి వ్యవసాయ క్షేత్రంలో





నిర్వహించారు. మంథని పట్టణంలోని రామ్ రెడ్డి నివాసంలో ఆయన భౌతికాయానికి రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ వెంకటస్వామి, మాజీ ఎంపీ వెంకటేష్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా మీదుగా పాత పెట్రోల్ బంక్ , సూరయ్య పల్లె నుండి కాకర్ల పల్లె మీదుగా ఖమ్మంపల్లి శివారులోని సీతంపల్లి లోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో కుటుంబ సభ్యులు కన్నీటి మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల కార్యక్రమంలో బిజెపి శ్రేణులు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు తెలుగుదేశం పార్టీ నాయకులు సైతం తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. బుధవారం రాత్రి మంథని కి చేరుకున్న రాంరెడ్డి భౌతిక కాయానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రజలు అభిమానులు రామ్ రెడ్డి భౌతిక కాయకి కన్నీటి వీడ్కోలు తెలుపుతూ ఆయన కుమారుడు బిజెపి రాష్ట్ర



నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డికి ధైర్యాన్ని అందించారు.

## మృత్యుంజయుడికి అశ్రుతర్పణం

### కదిలిన జనం.. కన్నీరైన మంథని జననేత రాంరెడ్డికి అంతిమ వీడ్కోలు

### వేలాదిమంది అశ్రునయనాల మధ్య కాటి వరకు కన్నీటి యాత్ర

### తుపాకీ తూటాలకు బెదరని సింహం..

### అనంతలోకాలకు పయనం

ముత్తారం, ప్రభాతవార్త:

మంథని నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, ప్రజా నాయకుడు చందుపట్ల రాంరెడ్డి అంతిమ యాత్ర గురువారం అత్యంత శోకతప్త హృదయాల మధ్య సాగింది. తన రాజకీయ ప్రస్థానంతో నియోజకవర్గ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఈ`మృత్యుంజయుడ్డికి వీడ్కోలు పలికేందుకు అభిమానులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చారు.హైదరాబాద్ నుండి స్వగృహానికి.. కన్నీటి స్వాగతం మంగళవారం హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో కన్నుమూసిన రాంరెడ్డి భౌతిక కాయాన్ని బుధవారం రాత్రి మంథనిలోని ఆయన స్వగృహానికి తరలించారు. అప్పటికే వేచి ఉన్న వేలాది మంది అభిమానులు, కార్యకర్తలు ఆయన భౌతిక కాయాన్ని చూడగానే కన్నీటి పర్యంతమయ్యారు. రాత్రంతా ప్రజలు ఆయన నివాసం వద్ద





బారులు తీరి నివాళులర్పించారు.రాజకీయ దిగ్గజాల పరామ ర్శరాష్ట్ర మంత్రు దుద్దిల్ల శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ వెంకటస్వామి, అదేవిధంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎంపీ వెంకటేష్ నేత, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, మాజీ జడ్పిటిసిలు నాగినేని జగన్మోహన్ రావు, మైదం భారతి వరప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి, రాష్ట్ర నాయకులు నల్లా మనోహర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మంథని అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్‌తోపాటు పలువురు రాంరెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మంథని రాజకీయాల్లో రాంరెడ్డి ఒక ధైర్యవంతుడైన నేతగా గుర్తింపు పొందారని, ఆయన మరణం నియోజకవర్గానికి తీరని లోటని పేర్కొన్నారు. రాంరెడ్డి సతీమణి సుమతి రెడ్డి, కుమారులు సునీల్ రెడ్డి, అనిల్ రెడ్డిలను మంత్రి ఓదార్చారు. మంథని నుంచి సీతంపేట వరకు.. గురువారం ఉదయం మంథనిలోని ఆయన నివాసం నుండి అంతిమ యాత్ర ప్రారంభమైంది. రాంరెడ్డి పార్థివ దేహాన్ని పూలతో అలంకరించిన వాహనంలో ఉంచి ఊరేగింపుగా తీసుకెళ్లారు.`రాంరెడ్డి అమర్ రహే.. జోహార్ రాంరెడ్డి అంటూ అభిమానులు చేసిన నినాదాలు మిన్నంటాయి.గ్రామగ్రామాన నివాళులు: ఈ యాత్ర మంథని మండలం సూరయ్యపల్లి, కాకర్లపల్లి, రామకృష్ణాపూర్ గ్రామాల మీదుగా సాగింది. ప్రతి గ్రామంలోనూ ప్రజలు రోడ్ల పైకి వచ్చి తమ మాజీ ఎమ్మెల్యేకు కన్నీటి నివాళులు అర్పించారు. ముగిసిన ప్రయాణం: చివరగా ముత్తారం మండలం సీతంపేట (సీతంపల్లి) లోని ఆయన వ్యవసాయ క్షేత్రానికి పార్థివ దేహం చేరుకుంది. అక్కడ కుటుంబ సభ్యులు, బంధువుల రోదనల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు.మూగబోయిన మంథని ఒక సామాన్య సర్పంచ్ స్థాయి నుండి ఎమ్మెల్యే వరకు ఎదిగి, ఎన్నో ఆపదలను, చివరకు మృత్యువును సైతం ఎదిరించిన రాంరెడ్డి ప్రస్థానం నేటితో ముగిసింది. ఆయన మరణంతో మంథని నియోజకవర్గంలో విషాద ఛాయలు అలముకున్నాయి. పార్టీలకు అతీతంగా నాయకులు, ప్రజలు ఆయన సేవలను స్మరించుకుంటూ ఈ కన్నీటి యాత్రలో భాగస్వాములయ్యారు.



# రాజాపూర్ పంచాయతీ కార్యదర్శి పై డీఎల్పీఓ విచారణ

రామగిరి ప్రభాతవా

ర్తామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం డీఎల్పీఓ కొమురయ్య విచారణ చేపట్టారు. డిసెంబర్ 30వ తేది, జనవరి 1వ తేదిన పంచాయతీ కార్యదర్శిపై గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య కలెక్టర్ కు, డీపీఓకు ఫిర్యాదు చేశారు. కార్యదర్శి ఇంటి పన్నులు వసూలు చేసి గ్రామ అభివృద్ధి కోసం కాకుండా స్వంత అవసరాలకు వాడుకున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో డీఎల్పీఓ విచారణ చేపట్టారు. గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య మాట్లాడుతూ గత సర్పంచుల పదవీ కాలం ముగిసిన తర్వాత పంచాయతీ సెక్రటరీ కనీస అభివృద్ధి పనులు చేపట్టకుండా బిల్లులు స్వంతంగావాడుకున్నారన్నారు. అంతేకాకుండా పంచాయతీ సిబ్బందిని బెదిరింపులకు గురి చేస్తూ



వారిపై పలుమార్లు చేయి కూడా చేసుకున్నాడని అధికారికి వివరించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది కూడా పంచాయతీ కార్యదర్శి తమపై చేయి చేసుకున్నాడని డీఎల్పీఓ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. రాజాపూర్ గ్రామంలో కలెక్టర్ పర్యటన ఉన్న కనీస ఏర్పాట్లు చేయకుండా చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్యాలయానికి ఆలస్యంగా వచ్చాడని వివరించారు. ప్రోటోకాల్ విస్మరిస్తూ సర్పంచ్ కు గానీ సర్పంచ్ పేరుతో కానీ కనీస సమాచారం ఇవ్వకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని అన్ని ఆధారాలతో డీఎల్పీఓ కు సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, సిబ్బంది సమాధానాలు విన్న డీఎల్పీఓ దీనిపై కలెక్టర్ కు నివేదిక అందజేస్తానని వెల్లడించినట్లు సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏఎంసి డైరెక్టర్ పుల్లెల సతీష్,ఉప సర్పంచ్ శ్రీకాంత్ ,వార్డు మెంబర్ లు:సుజాత శేషి కుమార్, హఫీజ్,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు :కల్వ శ్రీనివాస్ వెంకటిసంతోష్, (సంతు)కొమురయ్య,కుమార్,సుమన్,రాజమల్లు, అభి, అశోక్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి మృతి పట్ల ఖమ్మంపల్లి గ్రామస్తుల కొవ్వత్తుల నివాళి

ముత్తారం, ప్రభాతవార్త:

మంథని మాజీ శాసన సభ్యుడు చందుపట్ల రాంరెడ్డి గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల సంతాపం తెలుపుతూ ఖమ్మంపల్లి గ్రామస్తులు కొవ్వత్తులతో నివాళి అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్క రాజేశ్వరీ రాజయ్య, ఉప సర్పంచ్ కారుకూరి సతీష్, మాజీ



ఎంపిపి చంద్రగిరి పద్మ దుర్గయ్య, మాజీ ఎంపిటిసిలు అల్లం తిరుపతి, బండారి సుధాకర్, మాజీ సర్పంచ్ జక్కుల సదయ్య గౌడ్, కెక్కర్ల శ్రీనివాస్, మొగిలి, సదయ్య, కొమురవెల్లి, కన్నం సత్యనారాయణ, శంకర్, సమ్మయ్య, నర్సయ్య, లక్ష్మిరాజం, రవి, సమ్మయ్య, బానయ్య, శ్రీనివాస్, రమేష్ తదితరులున్నారు.

# ఎమ్మార్వో కార్యాలయంలో ఎఆర్ కానిస్టేబుల్ వీరంగం

**ఆర్ఐ జూనియర్ అసిస్టెంట్ పై బండ బూతులు**

**పోలీసోడితోనే నాటకాలా అంటూ వార్నింగ్**

**ఎమ్మార్వో సాక్షిగా సిబ్బంది పై బెదిరింపులు**

**స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు సమాచారం**



వరంగల్ క్రైం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

నేను పోలీసును చెప్పింది చేయాలే తప్ప ఎదురు చెప్పకూడదు. ప్రభుత్వం నియమాల కంటే ముందే పని కావాలి లేకుంటే అంతు చూస్తాను. ఆలస్యానికి కారణం వినకుండానే లం.. అంటూ అధికారులపై దౌర్జన్యం. ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీలో అప్లై చేసి రెండు వారాలకే ఆలస్యం అయ్యిందని ఆర్ఐ జూనియర్ అసిస్టెంట్ పై ఓ ఎఆర్ కానిస్టేబుల్ చిందులేసిన ఘటన ఖిలా వరంగల్ తహసీల్దార్ కార్యాలయంలో గురువారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి జనవరి 19న మండ స్రవంతి భర్త చనిపోవడంతో ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ అప్లై చేశారు. భాధితురాలుకు బంధువు అయినా ఓ హెడ్ కానిస్టేబుల్ పైరవీకోసం వచ్చాడు. అంతకు ముందే కాల్ చేసి కూడా ఫోన్ లో మాట్లాడి దమ్కీ ఇచ్చాడు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ అప్లై చేసిన రోజు నుండి 30 పని దినాల్లో సర్టిఫికెట్ జారీ చేయాలనీ ప్రభుత్వం నియమం ఉంది. సర్టిఫికెట్ అప్లై చేసిన జనవరి 19 నుండి ఫిబ్రవరి 5 గురువారం వరకు 22రోజుల్లో రెండు ఆదివారాలు, ఒక 26జనవరి, సమ్మక్క సారక్క పండగ సంబంధించి రెండు రోజులు 5రోజులు సెలవు దినాలే పోయాయి. మేడారం జాతరకు రెవెన్యూ సిబ్బంది నాలుగు ఐదు రోజులు డ్యూటీ పై వెళ్లారు. తహసీల్దార్ వారం సెలవు పై అజ్మీర్ మొక్కులకోసం వెళ్లారు. ఈ 22రోజుల్లో రెవిన్యూ సిబ్బందికి వారం రోజులు కూడా అందుబాటులో లేవు. అయినా పోలీస్ అధికారి కావడంతో నెల రోజుల గడువు ఉన్న సర్టిఫికెట్ వారంలో పూర్తి చేసి ఇంకో రోజులో అప్పజెప్పడానికి ప్రయత్నం చేయడానికి రెడీ చేశారు. ఈలోపే పోలీస్ అనే అహంకారంతో ఫోన్ లో లం.. అంటూ భాషను వాడడం గురువారం నేరుగా సమాధానం వినకుండా బూతు పురాణం అందుకోవడం కార్యాలయంలో చర్చ నీయంసంగ మారడం సిబ్బంది భయ బ్రాంతులకు గురి కావడం జరిగింది. సర్టిఫికెట్ జారీలో ఆలస్యం అయినా ఏమైనా డిమాండ్ చేసినా తహసీల్దార్ కు ఫిర్యాదు చేస్తే సరిపోతుంది. సిబ్బంది పై జరిగిన పంచాయతీ ఎమ్మార్వో దగ్గరకు వచ్చిన కానిస్టేబుల్ అహం తగ్గక పోవడమే కాకుండా తహసీల్దార్ ఎదుటే గంటకు పైగా వాగ్వాదానికి దిగాడు. అంతే కాకుండా బెదిరింపులకు పాల్పడడం రెవిన్యూ సిబ్బందికి కార్యాలయానికి వచ్చిన ప్రజలకు ఏం చేయాలో అర్థం కానీ పరిస్థితి ఏర్పడింది. అప్పటి వరకు చూస్తున్న జనాలు కానిస్టేబుల్ పై విరుచుకు పడడంతో సదరు కానిస్టేబుల్ సిబ్బందికి క్షమాపణ చెప్పడం కోసమెరుపు. అయోమయానికి గురైన సిబ్బంది స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

# సీఎం పర్యటన నేపథ్యంలో సమన్వయంతో విధులు నిర్వర్తించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,**

**జిల్లా ఎస్పీ సంకీర్త్**




ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈ నెల 8వ తేదీన ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో సీఎం పర్యటనకు చేయాల్సి న ఏర్పాట్లపై రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, వైద్య, విద్యుత్, అగ్నిమాపక, దేవాదాయ, డిఆర్డీఓ, ఎక్సైజ్, ఆర్డబ్ల్యూఎస్, రవాణా, ఆర్టీసీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసీఎం పర్యటన సందర్భంగా శాఖల వారిగా నిర్వర్తించాల్సి న విధులపై దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి, శాఖల వారీగా కేటాయించిన బాధ్యతలను వివరించారు. హెలిప్యాడ్ వద్ద ఉన్న విద్యుత్ వైర్లను తొలగించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. కోటంచ, చెల్పూర్ రెండు హెలిప్యాడ్ల వద్ద అగ్నిమాపక సిబ్బంది అగ్నిమాపక వాహనాలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. అత్యవసర వైద్య సేవల కోసం కొడవటంచలో సేఫ్ హౌస్ ఏర్పాటు చేయాలని తెలిపారు. చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో జరిగే సభా ప్రాంగణం వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెల్పూర్ లో పబ్లిక్ మీటింగ్ జరిగే ప్రాంతంలో ఆయుష్ ఆసుపత్రిలో సేఫ్ హౌస్, అలాగే మీటింగ్ ప్రాంగణంలో ప్రత్యేక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి శాహెలిప్యాడ్ను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని, అవసరమైన చోట్ల బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రవాణా శాసీఎం కాన్వాయ్కు అవసరమైన వాహనాల ఏర్పాటు, సీఎం ప్రయాణానికి వినియోగించే వాహనాల ఫిట్నెస్ తనిఖీలు, అనుభవజ్ఞులైన డ్రైవర్ల నియామకం చేయాలని స్పష్టం చేశారు. దేవాదాయ శాకొడవటంచ ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, వీఐపీల ప్రోటోకాల్, పురోహితుల నియామకం చేయాలని సూచించారు. కొడవటంచ ఆలయ ప్రాముఖ్యత తెలియజేసేలా వివరమైన నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో మన జిల్లా పరిధిలోని ప్రజాప్రతినిధులకు సీఎం పర్యటన సమాచారం తెలియజేయాలని తెలిపారు. పబ్లిక్ మీటింగ్ ప్రాంగణంలో సైన్ బోర్డులు, తాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సిబ్బంది, వీఐపీ పాసులు, వాహన పాసుల జారీపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ హరికృష్ణ, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్సూర్ నాయక్, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, డి ఆర్ డి ఓ బాలకృష్ణ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ శ్వేత, ఆర్టీసీ డీఎం ఇందు, డిపిఓ శ్రీలత, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేయూలో కౌన్సిలర్ల నియామకం కోసం చర్యలు



ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం యుజీసీ మార్గదర్శకాల ప్రకారం, విద్యాసంస్థలలో మానసిక ఆరోగ్య మద్దతు వ్యవస్థలను బలోపేతం చేయడం లక్ష్యంగా, కాకతీయ విశ్వవిద్యాలయం దాని అనుబంధ కళాశాలల బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులకోసం కౌన్సెలర్ల నియామకానికి చర్యలు ప్రారంభించింది. వైస్‌చాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం సర్క్యులర్ విడుదల చేశారు. సోషియాలజీ విభాగం ఆచార్యులు డాక్టర్ ఎం.స్వరంలత, చైర్మన్, సభ్యులుగా సైకాలజీ విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ సంపత్‌రెడ్డి, డాక్టర్ పి.మాలతీ, అకాడమిక్ విభాగ సహాయ రిజిస్ట్రార్ - మెంబర్ కన్వీనర్‌గా ఉన్నారు. వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం సమక్షంలో వీరికి దశ, దిశా నిర్దేశనం చేశారు. ఈ సదుపాయాన్ని బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు.

# అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్ వీరేశంకు అరుదైన సన్మానం

ప్రతిభకు పేదరికం అరకొర చదువు అడ్డు కాదు. నిరూపించిన ఫోటోగ్రాఫర్ ఇరుకుల్ల వీరేశం.







**ఓదెల,ప్రభాత వార్త:** తన కెమెరాతో అద్భుతమైన దృశ్యాలను చిత్రీకరించి అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయిలో అనేక అవార్డులు గెలుచుకున్న ఫోటోగ్రాఫర్ ఇరుకుల్ల వీరేశం కు అరుదైన సన్మానం లభించింది. తాను విద్యనభ్యసించిన పొత్కపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రముఖుల సమక్షంలో సన్మానం పొంది విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచారు ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన ఇరుకుల్ల వీరేశం పొత్కపల్లి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు విద్యనభ్యసించారు. కుటుంబ పేదరికం కారణంగా బాధ్యతలు భుజానికి ఎత్తుకొని పై చదువులు కొనసాగించ లేకపోయారు. జీవనోపాధి కోసం రైల్లో ప్రయాణం చేస్తూ మంచిర్యాల కేంద్రంగా సమీప గ్రామాలకు సైకిల్ పై వెళుతూ పచ్చళ్లను విక్రయించారు. అలసిపోయిన సందర్భంలో మంచిర్యాల లోని ఒక ఫోటో స్టూడియోలో ఆశ్రయం పొందేవారు ఆ క్రమంలో ఫోటోగ్రఫీ పై మక్కువ పెంచుకొని చిన్నగా ఫోటోగ్రఫీలో మెలకువలు నేర్చుకున్నారు పచ్చళ్ళ అమ్మకంతో పాటు వివిధ వ్యాపకాల ద్వారా సేకరించుకున్న చిన్న మొత్తాలతో పొత్కపల్లిలో బంధువులు నడుపుతున్న ఒక ఫోటో స్టూడియోలో చేరి స్థానం సంపాదించారు అనంతర కాలంలో మాస్టర్ స్టూడియోను సొంతం చేసుకున్నారు. చదువు అంతంత మాత్రమే అయినప్పటికీ అత్యంత పట్టుదలతో ఫోటోగ్రఫీలో నైపుణ్యాలను స్వయంగా నేర్చుకొని అద్భుత చిత్రాలను అందించారు. అరకులో గిరిజనుల జీవితాలు, మహారాష్ట్రలో వినాయక ఉత్సవాలు, మేడారంలో సమ్మక్క జాతర, జమ్మూ కాశ్మీర్లో హిమాలయాల సౌందర్యం. ఇలా అనేక అంశాలపై అరుదైన దృశ్యాలను ఫోటోలు తీసి వివిధ పోటీలకు పంపించగా అనేక అవార్డులు అతడి ఒడిలో చేరాయి. అత్యంత ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ అవార్డులతో పాటు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బహుమతులను సైతం సొంతం చేసుకున్నారు. ఉన్నత చదువులు లేకపోయినా తన కళా నైపుణ్యంతో ఫోటోగ్రఫీ ద్వారా ఓదెల మండలానికి అలాగే తన సొంత గ్రామమైన జీలకుంట కు ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. ప్రతి విద్యార్థిలో ఏదో ఒక నిగూఢమైన నైపుణ్యం ఉంటుందని దాన్ని గుర్తించి ప్రోత్సహిస్తే అద్భుతంగా రాణిస్తారని వీరేశం నిరూపించారు. ప్రతిభకు పేదరికం అడ్డు కాదని, నైపుణ్యం ఉంటే ఏ రంగంలోనైనా రాణించగలరని వీరేశం జీవిత ప్రయాణం తెలియజేస్తుంది. ఇతని విజయ గాథ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని లక్ష్యంతో పొత్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య, ఏ ఏ పి సి చైర్మన్ మాచర్ల మోనిక తో పాటు స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ అంబాల సారమ్మ కొమురయ్య, కావటి రాజు యాదవ్ పూర్వ విద్యార్థులు వీరేశం ను అభినందించినారుఈ సందర్భంగా సన్మాన గ్రహీత మాట్లాడుతూ పొత్కపల్లి ప్రభుత్వ పాఠశాల తనకు జీవితాన్ని నేర్పిందని, ఉన్నత చదువులు లేకపోయినా నైపుణ్యం ఉంటే విద్యార్థులు ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని తెలిపారు. తనకు మాట్లాడడం రాదని, కెమెరా ద్వారా అనేక భావాలను చిత్రీకరించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వై శ్రీనివాస్ ,పీ భద్రయ్య, రామకృష్ణ అమృత కిషోర్, ఎన్ శ్రీనివాస్, రఘుపతి, రవీందర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు